

7

**బిల్‌గేట్స్‌తో చంద్రబాబు భేటీ**


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

J V NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 2 సంచిక -22 గురువారం 20 మార్చి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# క్షేమంగా భూమ్మీదకు సునీతా విలియమ్స్

## ఫ్లోరిడా సముద్ర జలాల్లో దిగిన డ్రాగన్ క్రూ కాప్సూల్
## వైద్య పరీక్షల కోసం తరలింపు

**మార్చి19(జర్నలిస్ట్ వార్త):** ఇన్నాళ్లుగా యావత్ ప్రపంచం ఎదురొన్న ఉత్కంఠకు శుభం కార్డు పడింది. 9 నెలలుగా అంతరిక్షంలో చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ సురక్షితంగా భూమి మీద దిగారు. భారత కాలమానం ప్రకారం తెల్లవారుజామున 3.27 గంటల సమయంలో వారు ప్రయాణిస్తున్న డ్రాగన్ క్రూ కాప్సూల్ ఫ్లోరిడా తీరానికి సమీపంలోని సముద్రజలాల్లో పారాషూట్‌ల సాయంతో సురక్షితంగా దిగింది. సునీతా, బుచ్‌లతో పాటు మరో ఇద్దరు వ్యోమగాములు కూడా వచ్చారు తొలుత సునీతా, బుచ్‌ను నాసా సిబ్బంది జాగ్రత్తగా క్యాప్సూల్ నుంచి బయటకు తీసుకొచ్చారు. అనంతరం వారిని వైద్య పరీక్షల కోసం స్ట్రెచ్చర్లపై తరలించారు. ఐఎస్ఎస్‌లోని సూక్ష్మస్థాయి గురుత్వాకర్షణ శక్తిలో ఎక్కువ సమయం గడిపినందుకు ఇద్దరు వ్యోమగాములు బలహీనంగా మారారని నిపుణులు చెబుతున్నారు.

మిగతా2లో...



## ప్రత్యేకంగా ఒక భాషను ఏ రాష్ట్రం పైనా బలవంతంగా రుద్దడం లేదు: కేంద్రం

మూడు భాషలను ఆయా రాష్ట్రాలు, ప్రాంతాలు, విద్యార్థులే నిర్ణయించుకోవాలని వెల్లడి



2లో

## పాడిపరిశ్రమ ప్రోత్సాహానికి పెద్దపీట



2లో.

గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల కేటాయింపు

అసోంలో రూ. 10,601 కోట్ల పెట్టుబడితో యూరియా కాంప్లెక్స్

మహారాష్ట్రలో ఆరులేన్ల గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ నిర్మాణం

కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

# 3,04,965 కోట్లు

## తెలంగాణ బడ్జెట్



- అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టితో కేటాయింపులు
- బడ్జెట్ మొత్తంగా రూ.3,04,965 కోట్లు
- మూలధన వ్యయం రూ.36,504 కోట్లు
- రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు
- మహాలక్ష్మీ పథకం కింద రూ.5,005 కోట్లు
- మహిళలతో రైస్ మిల్లులు, మినీ గోదాములు
- మద్యం ఆదాయంతోనే చక్కబెట్టే యత్నాలు
- రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన భట్టి విక్రమార్క

## ఆరు గ్యారెంటీలు లక్ష్యంగా బడ్జెట్

**మార్చి19(జర్నలిస్ట్ వార్త):**

తెలంగాణ శాసనసభలో ఆర్థిక మంత్రి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క 2025-26 సంవత్సరానికి బడ్జెట్ ప్రవేశపెట్టారు. రూ.3,04,965 కోట్లతో బడ్జెట్ కు రూపకల్పన చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రవేశపెట్టిన తొలి పూర్తిస్థాయి బడ్జెట్ ఇదే. సభలో బడ్జెట్ ప్రవేశపెడుతూ భట్టి విక్రమార్క ప్రసంగించారు. తెలంగాణ సుస్థిర అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఛిద్రమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు జవాబుదారీ పాలనను అందిస్తున్నట్లు వివరించారు.రాష్ట్రంలో ప్రతీ పౌరుడికి మెరుగైన వైద్యం కోసం చర్యలు తీసుకుంటున్నామని, విద్యావ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. అన్నదాతల సంక్షేమం కోసం పాటుపడుతున్నామని వివరించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చెప్పిన 'నీకు కనిపించిన బలహీనులైన నిరుపేద ముఖాన్ని గుర్తు తెచ్చుకో.. నువ్వు తీసుకున్న చర్య అతడికి ఉపయోగపడుతుందో లేదో అని నిన్ను నువ్వే ప్రశ్నించుకో' అనే మాటలను పాటిస్తూ తమ ప్రభుత్వం ముందుకెళుతోందని భట్టి విక్రమార్క చెప్పారు.



2లో.

## స్మితా సబర్వాల్‌కు నోటీసులు ?

జారీ చేసేందుకు సిద్ధమైన వ్యవసాయ వర్సిటీ

విశ్వవిద్యాలయం నుంచి వాహన అద్దెకు నిధులు తీసుకోవడంపై ఆడిట్ శాఖ అభ్యంతరం

సీఎంవో అదనపు కార్యదర్శి హెూదాలో రూ.61 లక్షలు తీసుకున్న స్మితా సబర్వాల్

2లో.

## హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్ గ్లోబల్ ఆఫీస్



2లో.

2వేల మంది ఉద్యోగులతో ప్రారంభించేందుకు నిర్ణయం

తెలంగాణ ప్రభుత్వంతో కీలక ఒప్పందం

సిఎం రేవంత్ సమక్షంలో కుదిరిన ఎంవోయూ

# ఢిల్లీకి మూటలు మోసేలా బడ్జెట్



నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయింది

అంకెలు ఎందుకు ఆగమాయ్యాయో చెప్పు

బడ్జెట్‌పై ఘాటు విమర్శలు చేసిన కెటిఆర్

హైదరాబాద్, **మార్చి19(జర్నలిస్ట్ వార్త):** ఒక్క మాటలో ఈ బడ్జెట్ గురించి చెప్పాలంటే.. ఢిల్లీకి మూటలు పంపే బడ్జెట్‌లా ఉందని అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు గుప్పించారు. నీ తెలివి తక్కువ తనం వల్ల, నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయిందని సిఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి నేరుగా విమర్శలు చేశారు. మీడియా ముందు రంకెలు వేయడం కాదు.. అంకెలు ఎందుకు ఆగమాయ్యాయో చెప్పు. గత బడ్జెట్ సందర్భంగా చెప్పినట్లు మీ బడ్జెట్ అంచనాలకు ఎందుకు చేరుకోలేకపోయింది.

మిగతాది 2లో...

## పెనంలో నుంచి పొయ్యిలో పడ్డ జనం



2లో.

బడ్జెట్ ఆరు గ్యారెంటీలను విస్మరించింది

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు

## గద్దర్ అవార్డులకు దరఖాస్తులు

2లో.

22వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు దరఖాస్తులను స్వీకరణ

ఫీచర్ ఫిల్మ్ ఎంట్రీ ఫీజు రూ. 11,800

# తెలంగాణ బడ్జెట్ 3,04,965 కోట్లు

**హైదరాబాద్,మార్చి19(జర్నలిస్ట్ వార్త):**
ఆరు గ్యారెంటీలకు భారీగా కేటాయింపులు చేస్తూనే....అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా భట్టి బడ్జెట్‌ను వండి వార్చారు. ఆయా రంగాలకు ఉన్నంతలో కేటాయింపులు చేశారు. ప్రధానంగా కేటాయింపుల్లో మహిళలకు పెద్దపీట వేశారు. రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు మెగా మాస్టర్ ప్లాన్ 2050 రూపొందించాం. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా కార్యాచరణ చేపడుతున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించాలనుకుంటున్న ఫ్యూచర్ సిటీకి మాత్రం కేవలం వంద కోట్లే కేటాయిచడం విశేషం. దీంతో ఎలా ముందుకు పోతారో చెప్పలేక పోయారు. ఇకపోతే ఆదాయంలో ప్రధాన వనరు మద్యం అమ్మకాలే కావడం విశేషం. తెలంగాణ బడ్జెట్ రూ.3,04,965 కోట్లు- కాగా.. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు- ఉందన్నారు. ఇక, మూలధన వ్యయం రూ.36,504 కోట్లుగా ఉందని పేర్కొన్నారు. బడ్జెట్ ప్రవేశ పెడుతూ..డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటిలో మహిళకు తొలి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహలక్ష్మి పథకం కింద బస్సులో ఉచిత ప్రయాణానికి రాష్ట్ర మహిళలకు రూ.5,005 కోట్లు- ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు. అలాగే, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా 433 కోట్ల రూపాయలను మహిళలు ఆదా చేసుకుంటు న్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అంతేగాక ఇందిరమ్మ ఇళ్లు మహిళల పేరుపై మంజూరుకు తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని చెప్పుకొచ్చారు. ఇక, మహిళలకు ఉద్యోగ అవకాశాల్లో కూడా దేశంలోనే అత్యధిక శాతం మన రాష్ట్రమే అవకాశాలు కల్పిస్తున్నదని వెల్లడించారు. తెలంగాణ ప్రజలు మమ్మల్ని నమ్మి అధికారం కట్టబెట్టారు. ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ పాలన సాగిస్తున్నాం. గత ప్రభుత్వ పాలనలో ఛిద్రమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం. తాత్కాలిక, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పనిచేస్తున్నాం. కొందరు దుష్ప్రచారమే పనిగా పెట్టుకున్నారు. ప్రభుత్వ ప్రతి చర్యనూ నిందిస్తూ ఆరోపణలు చేస్తున్నారు. గత ప్రభుత్వం 2 పడక గదుల ఇళ్లు ఇస్తామని ప్రజలకు నిరాశ మిగిల్చింది. చైనా ప్లస్ వన్ వ్యూహంతో రాష్ట్రాన్నిగ్లోబల్ తయారీ కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. ప్రతి మండలంలో మహిళలతో రైస్ మిల్లులు, మినీ గోదాములు ఏర్పాటు- చేస్తాం. ఐకేపీ కేంద్రాల్లో కొన్న ధాన్యాన్ని మహిళా రైస్ మిల్లుల్లో మిల్లింగ్ చేయిస్తాం. ఆ బియ్యాన్ని ఎఫ్‌సీఐకి సరఫరా చేసే బాధ్యతను మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగిస్తాం. మండల మహిళా సమాఖ్యల ద్వారా ఆర్టీసీకి అద్దెకు 600 బస్సులు కేటాయిస్తాం. ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చట్టాన్ని అమలు చేస్తున్న మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఓఆర్‌ఆర్ ఫేజ్-2 నీటి సరఫరా ప్రాజెక్టు చివరి దశకు చేరుకుంది. ఫేజ్-2 ద్వారా హెచ్‌ఎండీఏలో విస్తరించిన ప్రాంతాలకు తాగునీరు అందిస్తాం. హైదరాబాద్‌లో సమగ్ర వరద నీటిపారుదల ప్రాజెక్టుకు రూ.5,942 కోట్లు- కేటాయిస్తాం. దేశానికి తలమానికంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని రూపొందిస్తున్నాం. శ్రీశైలం-నాగార్జునసాగర్ రహదారుల మధ్య ఇది ఉంటుంది. 56 గ్రామాలు, 765 చదరపు కి.మీ విస్తీర్ణంలో దీన్ని ఏర్పాటు చేస్తున్నాం. ఫ్యూచర్ సిటీ-లో ఏఐ సిటీ-, ఫార్మా హబ్, స్పోర్ట్స్ సిటీ-, క్లీన్ ఎనర్జీ, ఇన్నోవేషన్ జోన్లు, మల్టీ మోడల్ కనెక్టివిటీ-, ఎలక్ట్రిక్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ఉంటాయి. ఈ ప్రాజెక్టును ఎఫ్‌సీడీఏ పర్యవేక్షిస్తుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బడ్జెట్‌లో వివిధ రంగాలకు కేటాయింపులిలా ఉన్నాయి. పంచాయతీరాజ్ శాఖ- రూ.31,605 కోట్లు, వ్యవసాయశాఖ- రూ.24,439 కోట్లు, విద్యాశాఖ- రూ.23,108కోట్లు,మహిళా శిశుసంక్షేమశాకు రూ.2,862 కోట్లు,పశు సంవర్ధకశాఖ- రూ.1,674 కోట్లు,పౌరసరఫరాల శాఖ- రూ.5,734కోట్లు,కార్మికశాఖకు రూ.900 కోట్లు,ఎస్సీ సంక్షేమం: రూ40,232 కోట్లు,ఎస్టీ సంక్షేమం- రూ.17,169 కోట్లు, బీసీ సంక్షేమం కోసం 11,405 కోట్లు కేటాయించారు. ఇకపోతే చేనేత రంగానికి- రూ.371 కోట్లు, మైనార్టీ సంక్షేమశాఖ- రూ.3,591 కోట్లు, పరిశ్రమలశాఖ- రూ.3,527 కోట్లు, ఐటీ- రంగం- రూ.774 కోట్లు, విద్యుత్ రంగం- రూ.21,221 కోట్లు, వైద్య రంగం- రూ.12,393 కోట్లు,పురపాలక రంగం- రూ.17,677 కోట్లు,నీటి పారుదలశాఖ- రూ.23,373 కోట్లు,రోడ్లు, భవనాల శాఖ- రూ.5,907 కోట్లు,పర్యాటక రంగం- రూ.775 కోట్లు,క్రీడలు- రూ.465 కోట్లు,అటవీ, పర్యావరణం- రూ.1,023 కోట్లు, దేవాదాయశాఖ- రూ.190 కోట్లు కేటాయించారు. ఆరు గ్యారంటీలకు- రూ.56,084 కోట్లు, రైతు భరోసా- రూ.18వేల కోట్లు,చేయూత పింఛన్లు రూ.14,861 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లు రూ.12,571 కోట్లు, మహాలక్ష్మి పథకానికి రూ.4,305 కోట్లు,గృహజ్యోతి- రూ.2,080 కోట్లు,సన్నాలకు బోనస్ రూ.1,800 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ- రూ.1,143 కోట్లు,గ్యాస్ సిలిండర్ రాయితీ- రూ.723 కోట్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా- రూ.600 కోట్లు,రాజీవ్ యువ వికాసం- రూ.6వేలకోట్లు,ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించారు.

## ప్రత్యేకంగా ఒక భాషను ఏ రాష్ట్రం పైనా బలవంతంగా రుద్దడం లేదు: కేంద్రం

**న్యూఢిల్లీ,మార్చి19(జర్నలిస్ట్ వార్త):**
ఏ రాష్ట్రం పైనా ప్రత్యేకంగా ఒక భాషను బలవంతంగా రుద్దడం లేదని కేంద్ర సహాయ మంత్రి సుకాంత మజుందర్ వెల్లడించారు. త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు, కేంద్ర ప్రభుత్వాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోన్న నేపథ్యంలో ఈ అంశం రాజ్యసభలో చర్చకు వచ్చింది. ఈ సందర్భంగా సుకాంత మజుందర్ మాట్లాడుతూ, జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) లో భాగంగా విద్యార్థులు నేర్చుకోవాల్సిన మూడు భాషలను ఆయా రాష్ట్రాలు, ప్రాంతాలు, విద్యార్థులే నిర్ణయించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. రాష్ట్రాలపై ఒక భాషను బలవంతంగా అమలు చేయడమనే ప్రశ్నే తలెత్తదని ఆయన స్పష్టం చేశారు.త్రిభాషా సూత్రంలో మూడు భాషల్లో రెండు భారతీయ భాషలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగ నిబంధనలు, రాష్ట్రాల ఆకాంక్షల మేరకు త్రిభాషా సూత్రాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. బహు భాషావాదాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా త్రిభాషా సూత్రం అమలు కొనసాగుతుందని ఆయన తెలిపారు.

## క్షేమంగా భూమ్మీదకు సునీతా విలియమ్స్

(మొదటి పేజి తరువాయి)
కండరాలు క్షీణించడం, సరిగా నిలబడలేక బ్యాలెన్స్ కోల్పోవడం వంటి సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. సునీతా విలియమ్స్ ల్యాండింగ్‌కు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. ఇక సునీతా విలియమ్స్ ల్యాండింగ్‌కు సంబంధించి 2013లో వచ్చిన హాలీవుడ్ మూవీ గ్రావిటీ- సినిమాకు గుర్తుకుతెచ్చింది. 2013లో హాలీవుడ్ నుంచి వచ్చిన సైన్స్ ఫిక్షన్ చిత్రం గ్రావిటీ. ఈ సినిమాలో హాలీవుడ్ హీరోయిన్ సాండ్రా బుల్లక్ కథానాయికగా నటించగా.. అల్ఫోన్సో కారోన్ దర్శకత్వం వహించాడు. అయితే ఈ సినిమా క్లైమాక్స్‌లో సాండ్రా బుల్లక్ అంతరిక్షం నుంచి భూమికి ల్యాండ్ అయిన సన్నివేశం ప్రస్తుతం సునీత విలియమ్స్ ల్యాండింగ్‌ను గుర్తుకుతెస్తుందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఇక ప్రాథమిక వైద్య పరీక్షల అనంతరం వారిని హ్యూస్టన్‌లోని జాన్సన్ స్పేస్ సెంటర్‌కు తరలిస్తారు. అక్కడ కొన్ని రోజుల పాటు వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులు నిశితంగా గమనిస్తారు. వ్యోమగాముల ఆరోగ్య పరిస్థితిని నానా వైద్యులు క్షుణ్ణంగా పరిశీలించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాకే కుటుంబ సభ్యులు వారిని కలుసుకునేందుకు అనుమతిస్తారు. ఇక అంతరిక్షంలో వ్యోమగాముల అనుభవాలను కూడా నాసా రికార్డు చేయనుంది. సుదీర్ఘకాలం అంతరిక్షంలో ఉన్న సమయంలో ఎదురైన సవాళ్లు, అనుభవాలు వంటివన్నీ తెలుసుకుని నాసా అధికారులు రికార్డు చేసుకుంటారు. చివరిగా వ్యోమగాములను తమ కుటుంబసభ్యులను కలుసుకునేందుకు అనుమతి ఇస్తారు. భూమ్మీదకు వచ్చాక తాను ముందుగా కుటుంబసభ్యులతో పాటు పెంపుడు శునకాలను కూడా చూడాలనుకుంటున్నట్టు- సునీతా విలియమ్స్ ఇటీవల పేర్కొన్నారు. గతేడాది బోయింగ్ స్టార్‌లైనర్ వ్యోమనౌకలో ఎనిమిది రోజుల అంతరిక్ష యాత్ర కోసం వెళ్లిన ఇద్దరు వ్యోమగాముల సాంకేతిక సమస్యల కారణంగా అక్కడే తొమ్మిది నెలల పాటు- చిక్కుకుపోయిన విషయం తెలిసిందే.

## స్మితా సబర్వాల్‌కు నోటీసులు?

**హైదరాబాద్,మార్చి19(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్‌కు జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నోటీసులు జారీ చేయడానికి సిద్ధమైంది. విశ్వవిద్యాలయం నుంచి వాహన అద్దెకు తీసుకున్న నిధులపై ఆడిట్ శాఖ అభ్యంతరం తెలిపింది. ఈ నేపథ్యంలో ఆమెకు నోటీసులు ఇవ్వాలని విశ్వవిద్యాలయ అధికారులు నిర్ణయించినట్లు సమాచారం.వాహన అద్దె కింద తీసుకున్న నిధులను తిరిగి చెల్లించాలని రెండ్రోజుల్లో ఆమెకు అధికారులు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలుస్తోంది. 2016 నుంచి 2024 మార్చి మధ్య కాలంలో సీఎంవో అదనపు కార్యదర్శి హోదాలో ఆమె 90 నెలలకు గాను వాహన అద్దె కింద రూ. 61 లక్షలు తీసుకున్నారు. న్యాయ నిపుణుల సూచనల మేరకు చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు వెల్లడించారు.

## పెనంలో నుంచి పొయ్యిలో పడ్డ జనం

### బడ్జెట్ ఆరు గ్యారెంటీలను విస్మరించింది
### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు



**హైదరాబాద్మార్చి19(జర్నలిస్ట్ వార్త):**
అట్టహాసంగా ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలుపై ప్రజలు ఆశలు వదులుకునేలా పద్దుల రూపకల్పన జరిగిందని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన తెలంగాణ బడ్జెట్‌పై కిషన్‌రెడ్డి స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంకెల గారడీతో తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేసిందన్నారు. పదేళ్లపాటు- భారాస రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అగాథంలోకి నెట్టేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు రాష్ట్రాన్ని పెనంపై నుంచి పొయ్యిలోకి పడేసినట్టు చేసింది. గతేడాది బడ్జెట్ పెట్టినప్పుడు తొలి ఏడాదే కదా అని తప్పించుకున్నారు. 15 నెలలు పాలించిన తర్వాత కూడా ఆరు గ్యారంటీ-లు, 420 వాగ్దానాల అమలును పూర్తిగా విస్మరించారు. వివిధ ప్రాజెక్టులకు భారీగా ప్రకటనలు చేసినా.. కేటాయింపులు, ఆచరణ శూన్యమని ఈ బడ్జెట్ ద్వారా స్పష్టమైంది. అంకెల గారడీ ద్వారా మరోసారి తెలంగాణ ప్రజలను నిట్టనిలువునా మోసం చేసిన బడ్జెట్ ఇది. ఎన్నికల హామీలపై ప్రజలు ఆశలు వదులుకోవాలని బడ్జెట్ నిరూపించింది. ప్రభుత్వ ఆదాయం, రాబడిపై కనీస అవగాహన లేకుండా అంచనాలు రూపొందించారు' అని కిషన్‌రెడ్డి విమర్శించారు.

# పాడిపరిశ్రమ ప్రోత్సాహానికి పెద్దపీట

**న్యూఢిల్లీ,మార్చి19(జర్నలిస్ట్ వార్త):**
పాడి రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దేశంలో పాల ఉత్పత్తిని, దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల నిధులను కేటాయించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటుగా మరి కొన్ని నిర్ణయాలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. పాడి పరిశ్రమ, ఎరువుల పరిశ్రమలను బలోపేతం చేయడంతో పాటు- డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి రూ.16,000 కోట్లకు పైగా పెట్టుబడులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.
దేశంలో పాల ఉత్పత్తిని పెంచడంతో పాటు- దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల నిధులు కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. అలాగే.. అస్సాంలోని నమ్రూప్‌లో రూ. 10,601 కోట్ల పెట్టుబడితో కొత్త బ్రౌన్‌ఫీల్డ్ అమ్మోనియా-యూరియా కాంప్లెక్స్ ఏర్పాటుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని పేర్కొన్నారు. బ్రహ్మపుత్ర వ్యాలీ ఫెర్టిలైజర్ కార్పొరేషన్ లిమిటెడ్ నేతృత్వంలోని ఈ ప్రాజెక్ట్ ఏటా 12.7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి చేయడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఎరువుల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి ఈశాన్య ప్రాంతంలోని రైతులకు సకాలంలో ఎరువులు అందేందుకు ఇది ఉపయోగపడుతోందన్నారు. పగోట్‌ను మహారాష్ట్రలోని చౌక్‌తో అనుసంధానించడానికి రూ.4,500 కోట్ల పెట్టుబడితో 6 లేన్ల యాక్సెస్-కంట్రోల్డ్ గ్రీన్ ఫీల్డ్ హైస్పీడ్ నేషనల్ హైవే నిర్మాణానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసిందని పేర్కొన్నారు. యూపీఐ లావాదేవీలు రూ. 210 లక్షల కోట్లకు చేరుకున్నాయని కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. రూ. 2 వేలు కంటే తక్కువ విలువ కలిగిన లావాదేవీలకు ఎలాంటి ఛార్జీ లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే ప్రస్తుత యూపీఐ విధానంలో కస్టమర్ బ్యాంక్, ఫిన్‌టెక్ సంస్థ, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్, యాప్ సంస్థ ద్వారా 4 అంచెల్లో లావాదేవీలు జరుగుతున్నాయని వివరించారు. తద్వారా లావాదేవీల్లో చార్జీలను భరించాల్సి వస్తోందని పేర్కొన్నారు. రూ.1,500 కోట్లు ఇన్సెంటివ్ రూపంలో చిన్న లావాదేవీలకు చార్జి లేకుండా చేస్తున్నామన్నారు. మరోవైపు మహారాష్ట్రలో రూ.4,500. 62 కోట్లతో 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మించాలని ఈ కేబినెట్ భేటీలో నిర్ణయించినట్లు వెల్లడించారు.ఈ రహదారి సరకు రవాణాలో ఎంతో ప్రయోజనకార ప్రాజెక్టుగా మారనుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

# హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్ గ్లోబల్ ఆఫీస్

**హైదరాబాద్మార్చి19(జర్నలిస్ట్ వార్త):** అమెరికాకు చెందిన మల్టీ నేషనల్ సంస్థ మెక్ డోనాల్డ్‌తో తెలంగాణ ప్రభుత్వం తో కీలక ఒప్పందం చేసుకుంది. సంస్థ విస్తరణలో భాగంగా మెక్ డోనాల్డ్స్ ఇండియా గ్లోబల్ ఆఫీస్ ను హైదరాబాద్ లో నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. త్వరలో 2,000 మంది ఉద్యోగులతో మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఇండియా ఆఫీసును నగరంలో ప్రారంభించనుంది. బుధవారం ఉదయం అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెక్ డోనాల్డ్ ఛైర్మన్, సీఈవో క్రిస్ కెంప్కెజెన్స్కీతో పాటు సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా తమ గ్లోబల్ ఆఫీస్ ఏర్పాటు-కు సంబంధించి మెక్ డోనాల్డ్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో పెట్టు-బడుల ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఆఫీస్ హైదరాబాద్లో ఏర్పాటు చేసేందుకు ముందుకు రావటంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ గ్లోబల్ సెంటర్ తమ రాష్ట్రంలోనే స్థాపించాలని పలు రాష్ట్రాలు పోటీ పడుతున్న సందర్భంలో మెక్ డోనాల్డ్ సంస్థ తెలంగాణను తమ పెట్టు-బడులకు గమ్యస్థానంగా ఎంచుకోవడం గర్వంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గత 15 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వివరించారు. సంస్థకు అవసరమైన శిక్షణ నైపుణ్యమైన ఉద్యోగులను నియమించుకునేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ- సేవలు వినియోగించుకోవాలని సూచించారు. యూనివర్సిటీ-ని స్కిల్ జోన్ గా ఉపయోగించుకుని, ఇక్కడ శిక్షణ పొందిన వారికి గ్లోబల్ ఆఫీస్ లోనే కాకుండా, దేశ విదేశాల్లో తమ ఆఫీసులు, అవుట్ లెట్లలో ఉద్యోగాలు కల్పించాలన్నారు. మెక్ డోనాల్డ్‌కు అవసరమైన మొత్తం వ్యవసాయ ఉత్పత్తులను స్థానిక రైతులు సమకూర్చేలా అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. దీంతో రైతుల ఆదాయం పెరుగుతుందని, రాష్ట్ర వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు. బెంగళూరు లాంటి ఇతర సిటీలతో పోలిస్తే హైదరాబాద్‌లో ప్రతిభావంతులైన నిపుణులతో పాటు- మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన జీవన ప్రమాణాలున్నాయని మెక్ డోనాల్డ్ సీఈవో క్రిస్ కెంప్కెజెన్స్కి అన్నారు. అందుకే హైదరాబాద్ ను తమ గ్లోబల్ ఇండియా ఆఫీస్ సెంటర్ గా ఎంచుకున్నట్లు- చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా మెక్ డోనాల్డ్ నిర్వహిస్తున్న కమ్యూనిటీ- అభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించారు. తదుపరి సంప్రదింపులు, ప్రభుత్వం సహకారంతో రాష్ట్రంలోనూ ఇటు-వంటి కార్యక్రమాలను చేపడుతామన్నారు. ప్రస్తుతం తెలంగాణలో 38 మెక్ డోనాల్డ్ ఔట్‌లెట్లు- ఉన్నాయి. ప్రతి ఏడాది మరో 3 లేదా 4 కొత్త ఔట్‌లెట్లను విస్తరించే ప్రణాళికలు ఉన్నాయి. కొత్తగా గ్లోబల్ ఇండియా ఆఫీసు ఏర్పాటు-తో రాష్ట్రంలోని యువతకు ప్రత్యక్షంగా పరోక్షంగా మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, మెక్ డోనాల్డ్ సీఈవోతో పాటు- గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ అధ్యక్షుడు స్కై ఆండర్సన్, చీఫ్ గ్లోబల్ ఇంపాక్ట్ ఆఫీసర్ జాన్ బ్యానర్, గ్లోబల్ ఇండయా హెడ్ దేశాంత కైలా పాల్గొన్నారు.

# ఢిల్లీకి మూటలు మోసేలా బడ్జెట్

(మొదటి పేజి తరువాయి)
నమ్మి ఓట్లేసిన పాపానికి 4 కోట్ల మందిని ముంచిన బడ్జెట్ ఇది అంటూ విమర్శలు చేశారు.. పదేండ్ల ప్రగతి రథచక్రానికి పంక్చర్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇది. రేవంత్ రెడ్డి అసమర్థతకు, చేతగానితనానికి నిలువుటద్దం ఈ బడ్జెట్. వీరి అసమర్థతత, చేతకాని తనం వల్ల ఆకాశం నుంచి పాతాళం వైపు ఆర్థిక వ్యవస్థ పోతున్నదంటే కచ్చితంగా బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకోవాలి. కేసీఆర్ ఏడాదికి రూ. 40 వేల కోట్ల అప్పు జేస్తే రంకెలు వేశారు. కానీ ఇవాళ ఒక్క ఏడాదికి లక్షా 60 వేల కోట్లు- అప్పు చేసి కొత్త ప్రాజెక్టు కట్టలేదు. ఒక్క ఇటు-క పేర్చలేదు. ఒక్క గ్యారెంటీ- కూడా పూర్తిగా అమలుకు నోచుకోలేదు. ఈ బడ్జెట్‌ను చూస్తుంటే లక్షల కోట్ల అప్పు టార్గెట్ కనబడుతున్నట్టు- ఉందని కేటీ-ఆర్ పేర్కొన్నారు. తొండ ముదిరితే ఊరసవెల్లి అవుతదని పెద్దలు చెబుతారు. కానీ ఊరసవెల్లి ముదిరితే రేవంత్ రెడ్డి అయితడని ఈబడ్జెట్ చూసిన తర్వాత అర్థమవుతుంది. సంక్షేమానికి సమాధి.. అభివృద్ధికి అడ్రస్ గల్లంతు.. ప్రజలకు ఇచ్చిన హామీలకు ఘోరీ కట్టి.. పార్టీ కార్యకర్తలకు మాత్రం వీళ్ల అబ్బ సొత్తు.. పప్పుబెల్లం లాగా 6 వేల కోట్లు- పంచి పెడుతారట. కార్యకర్తలకు ఇస్తామంటే చూస్తూ ఊరుకోవడానికి ఈ రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరు. పప్పుబెల్లంలాగా పంచి పెడుతామంటే.. అది యువ వికాసం కాదు కాంగ్రెస్ వికాసం అయితది అని కేటీఆర్ మండిపడ్డారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌పై బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ విమర్శలు గుప్పించారు. బడ్జెట్‌లో తెలంగాణ ఆడబిడ్డకు తీరని అన్యాయం చేశారని ఆయన అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన ఆయన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ-లు గోవిందా అని అర్థమైందని పేర్కొన్నారు. ఏడాది దాటిన ఉద్యోగాల ఊసే లేదని.. బిఆర్ఎస్ హయాంలో వచ్చిన నోటిఫికేషన్లు తామే ఇచ్చినట్లు- కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన తులం బంగారం, మహిళలకు నెలకు రూ.2వేలు, రూ.4వేలు పెన్షన్లు ఇస్తామన్న పాతరేశారని మండిపడ్డారు. కులగణన సర్వే పేరుతో వెనుకబడిన వర్గాలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ఎజెండా నెరవేర్చాల్సిన సమయం 40 శాతం గడిచిపోయిందని గుర్తు చేశారు. ప్రభుత్వం అందమే సక్కగా లేదు కానీ.. అందాల పోటీ-లు పెట్టేందుకు సిద్ధమవుతున్నారని విమర్శించారు. రంకెలు కాదు రేవంత్ రెడ్డి.. అంకెలు ఎక్కడ పోయినాయి అని ప్రశ్నించారు. ఆకాశం నుంచి బడ్జెట్ పాతాళానికి పడిపోతుందని.. పాలన చేతకాని ప్రభుత్వం.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.

## గద్దర్ అవార్డులకు దరఖాస్తులు

**హైదరాబాద్,మార్చి19(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ ఫిల్మ్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎఫ్‌డీసీ) గద్దర్ అవార్డుల దరఖాస్తులకు సంబంధించి ప్రకటన విడుదల చేసింది. దరఖాస్తుల స్వీకరణ, ఎంట్రీ ఫీజు వివరాలను వెల్లడించింది. గద్దర్ అవార్డులకు సంబంధించిన దరఖాస్తులు రేపు మధ్యాహ్నం 3 గంటల వరకు అందుబాటులో ఉంటాయని తెలిపింది. ఈ నెల 22వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు వెల్లడించింది.ఫీచర్ ఫిల్మ్, డాక్యుమెంటరీ ఫిల్మ్, షార్ట్ ఫిల్మ్, బుక్స్-క్రిటిక్స్ విభాగాల్లో దరఖాస్తులను ఆహ్వానించింది. 'ది మేనేజింగ్ డైరెక్టర్, తెలంగాణ ఫిలిమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్' పేరిట చెక్ లేదా డీడీ ద్వారా రుసుం చెల్లించాలని పేర్కొంది.ఎంట్రీ, దరఖాస్తు రుసుం వివరాలు ఇలా ఉన్నాయి. ఫీచర్ ఫిల్మ్ ఎంట్రీ ఫీజు రూ. 11,800, డాక్యుమెంటరీ, షార్ట్ ఫిల్మ్కు రూ. 3,450, బుక్స్ అండ్ క్రిటిక్స్ రూ. 2,360, అన్ని విభాగాల్లో అప్లికేషన్లకు ఫీజు జీఎస్టీతో కలిపి రూ. 5,900గా నిర్ణయించింది. పైన పేర్కొన్న ఎంట్రీ ఫీజులు జీఎస్టీతో కలిపి ఉన్నాయి.

# వేసవిలో అప్రమత్తంగా ఉండాలి

## అవసరమైతే నే బయటకు వెళ్ళాలి

### -ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు



**సత్తుపల్లి/మార్చి19(జర్నలిస్టు వార్త):**వేసవిలో అప్రమత్తంగా ఉండాలి అవసరమైతే నే బయటకు వెళ్ళాలనిసత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ సూపరింటెండెంట్ డాక్టర్. కె. వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వేసవికాలం మొదలైన తరుణం లో ఉదయం 10 నుంచి సాయంత్రం 4గంటల వరకు ఇళ్ల వద్దనే ఉండటం మంచిది అని ,అత్యవసరమైతేనే బయటకు రావాలని వచ్చినా తలకు రక్షణ గా టోపీ గానీ, గొడుగు గానీ వేసుకొని రావాలని సూచించారు. ఎక్కువ నీరు తాగుతూ పాలకూర,ముల్లంగి, వెల్లుల్లి, నీరుల్లి,బీట్రూట్,ఆకుకూరలు,పండ్లు క్రమం తప్పకుండా తీసుకోవాలని చెప్పారు. మజ్జిగ,నిమ్మరసం తీసుకోవాలని, శరీరము లో మార్పులోస్తే ఆసుపత్రిని సంప్రదించలన్నారు.

# వేసవిలో ఉచితంగా మజ్జిగ పంపిణీ

### -ప్రారంభించిన సత్తుపల్లి డిపో మేనేజర్



**కల్లూరు/మార్చి19(జర్నలిస్ట్ వార్త):**వేసవిలో ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం హర్షనీయమని సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి , ఎంపీడీవో చంద్రశేఖర్ లు పేర్కొన్నారు. బుధవారం కల్లూరు బస్టాండ్ లో డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్కే మునీర్ పాష సహకారంతో ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా దాతల సహకారంతో సత్తుపల్లి డిపో ఆధ్వర్యంలో కల్లూరు బస్టాండులో వేసవి లో మజ్జిగ పంపిణీ నిరంతరాయంగా సాగుతుందని అందుకు సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వేసవి మూడు నెలల పాటు ప్రతిరోజు దాతల సహకారంతో బస్టాండులో ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రయాణికుల ఆరోగ్య దృష్ట్యా సత్తుపల్లి డిపో మేనేజర్ ప్రత్యేక చొరవ తీసుకొని కల్లూరు బస్టాండ్ లో ప్రయాణికులు అందరికీ ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టి మూడు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసి ఈ సంవత్సరం కూడా కొనసాగించడం హర్షనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో కల్లూరు గ్రామ పంచాయతీ ఎల్ డి సి శామ్యూల్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ మునీర్ పాషా, విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, కంట్రోలర్ వై. వెంకటేశ్వర్లు, గోపాలస్వామి సిబ్బంది, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో మిషన్ భగీరథ లీకులు





కల్లూరు/మార్చి19(జర్నలిస్ట్ వార్త): గ్రామాలలో మిషన్ భగీరథ పైపులు తో ఇంటింటికి నల్లాలు ద్వారా నీటిని అందిస్తున్నారు. గ్రామాల్లో అక్కడక్కడా మిషన్ భగీరథ పైపు లైన్ లు లీకులు ఉన్నాయి అటువంటి లీకులు పంట్టించుకోకుండా నీటి సరఫరా చేస్తున్నారు. అందుకు నిదర్శనంగా ఆర్.డి. వో కార్యాలయం వద్ద, షుగర్ ఫ్యాక్టరీ వద్ద,లికేజీలు ఉన్నయి, పేరువంచ గ్రామం పంచాయితీ లలో లీకులను మిషన్ భగీరథ అధికారులు గుర్తించి లీకులు సరి చెయ్యాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# డబుల్ బెడ్రూంలలో మండల జర్నలిస్టులకు ప్రాధాన్యం

## -టీడబ్ల్యూజేఎఫ్ వినతితో కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ హామీ

### -ఇండ్ల స్థలాలు లేని చోట 'బెడ్రూంలు' ఇచ్చేందుకు కృషి





**ఖమ్మం/ మార్చి19(జర్నలిస్ట్ వార్త):**

జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో ఖాళీగా ఉన్న డబుల్ బెడ్రూంలను ఆయా మండలాల్లోని జర్నలిస్టులకు కేటాయించాల్సిందిగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) చేసిన విజ్ఞప్తికి జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సానుకూలంగా స్పందించారు. కొణిజర్ల మండలం తనికెళ్ల ఉన్నత పాఠశాల సందర్శనకు బుధవారం వెళ్లిన కలెక్టర్ ను టీడబ్ల్యూజేఎఫ్ నేతలు కలిసి వినతిపత్రం అందజేశారు. మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు అందరు పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన వారే కాబట్టి వారి ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని మేలు చేసే విధంగా చర్యలు తీసుకోగలరని కోరారు. మండలాల్లో ఇండ్ల స్థలాలు అందుబాటులో ఉంటే వాటిని కేటాయించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో అందుబాటులో ఉన్న డబుల్ బెడ్రూంలను జర్నలిస్టులకు కేటాయించాలని విజ్ఞప్తి చేయడంతో కలెక్టర్ స్పందించారు. కచ్చితంగా ఈ దిశగా ఆలోచన చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలోని వివిధ మండలాల్లో అందుబాటులో ఉన్న డబుల్ బెడ్రూంల వివరాలను కలెక్టర్ కు వినతిపత్రంతో పాటు సమర్పించడంతో ఇండ్ల స్థలాలు అందుబాటులో లేని చోట డబుల్ బెడ్రూంల కేటాయింపుల్లో జర్నలిస్టులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చేందుకు కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లాకు 8,956 ఇండ్లు మంజూరు అయ్యాయని, 7,229 టెండర్ల కేటాయింపు కాగా 6,107 నిర్మాణాలు పూర్తయ్యాయని, 5,581 ఇండ్లు కేటాయించగా, 655 నిర్మాణ దశలో ఉన్నాయని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు వివరించారు. వీటితో పాటు నిర్మాణం పూర్తయిన 526 ఇండ్లు, 467 టెండర్లు పూర్తయి ఇండ్ల నిర్మాణం ప్రారంభం కావాల్సి ఉందని వీటన్నింటిలోనూ జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరడంతో కలెక్టర్ అంగీకరించారు. కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పల్లా కొండల్ రావు, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, స్వేచ్ఛ సాగర్, సుభాన్, రవి, శరత్ తదితరులు ఉన్నారు.

### నేటి నుంచి జర్నలిస్టుల కోసం రేషన్ కార్డుల డ్రైవ్

టీడబ్ల్యూజేఎఫ్ నేతల విజ్ఞప్తి మేరకు గురువారం నుంచి జర్నలిస్టుల రేషన్ కార్డుల కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పిన్ రెడ్డి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. కలెక్టరేట్ లో బుధవారం తనను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలతో అదనపు కలెక్టర్ మాట్లాడారు. కలెక్టర్ ఐడీవోసీ (కలెక్టరేట్) మీసేవ కేంద్రం ద్వారా జర్నలిస్టులు గురు, శుక్ర, శనివారాల్లో అప్లికేషన్ చేసుకుంటే వెంటనే ఆ దరఖాస్తులను పరిశీలించి రేషన్ కార్డు ఇచ్చేందుకు చర్యలు చేపడుతామన్నారు. ఆన్ లైన్ అయిన వెంటనే తహశీల్దారు, డీఎస్ వో జాప్యం లేకుండా అప్రూవ్ చేసేలా చూస్తామన్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారు తిరిగి అప్లికేషన్ చేయాల్సిన అవసరం లేదని సూచించారు. మీ సేవ కేంద్రాల అక్ నాలెడ్జ్మెంట్ తీసుకు వస్తే వెంటనే రేషన్ కార్డు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. చేర్పులు, మార్పుల వంటివి ఉంటే కూడా అప్లికేషన్ చేసుకోవచ్చుని సంబంధిత చర్యలనూ వెంటనే చేపడుతామని హామీ ఇచ్చారు. అదనపు కలెక్టర్ ను కలిసిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పల్లా కొండల్ రావు, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, సీవీఆర్ శ్రీనివాస్, వెగినాటి మాధవరావు, కూరాకుల గోపీ, మానుకొండ రవికిరణ్, స్వేచ్ఛ సాగర్, సుభాన్, మధుసూదన్, పీటీఐ నాగేశ్వరరావు, ఉపేందర్, అర్షద్, కిరణ్, గణేష్, రవి, శరత్ తదితరులు ఉన్నారు.

# అధికారుల సమన్వయంతో వేసవి నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలి

### - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా





వరంగల్/మార్చి19(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో సమ్మర్ యాక్షన్ ప్లాన్, ఎలక్ట్రిసిటీ, ఇందిరమ్మ ఇండ్లు, ఎల్ఆర్ఎస్ అంశాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, సిఇఓ జడ్పీ రాంరెడ్డి పాల్గొన్నారు. జిల్లాలోని మండలాలలో వేసవి నీటి ఎద్దడి నివారణ చర్యలపై ముందస్తు జాగ్రత్త, ఆర్డబ్ల్యూఎస్, ఎన్ఆర్ఈజీఎస్, ఎల్ఆర్ఎస్, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై మండలాల ప్రత్యేక అధికారులు ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలతో సమీక్షించి పురోగతి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో నీటి సమస్య తీవ్ర ప్రభావం చూపే గ్రామాలను గుర్తించి
ఎక్కడైనా బోర్ వెల్స్ రిపేరు ఉన్నట్లు అయితే త్వరగా చేయించుకోవాలన్నారు. ప్రైవేట్ బావులను అద్దెకు తీసుకొని ఆయా ప్రాంత ప్రజలకు ఎలాంటి సమస్య రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకొనుటకు ఈ నెల 31 వరకు 25 శాతం రిబెట్ పొందుటకు అవకాశం ఉన్నందున ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఎన్.ఆర్.ఎస్ పై వచ్చిన దరఖాస్తులకు ప్రొసీడింగ్ ఇచ్చినట్లు ఐతే ప్రజలు ముందుకు వస్తారని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సీఈఓ జిల్లా పరిషత్ రాంరెడ్డి మాట్లాడుతూ, ఈ వేసవిలో తాగునీటికి ఇబ్బంది రాకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి రోజు కార్యదర్శులతో సమీక్ష చేసుకోవాలని ఎక్కడైనా ఏదైనా ప్రాబ్లం ఉంటే వెంటనే రెక్టిఫై చేయాలని కోరినారు అదేవిధంగా మొదటి దశలో మంజూరైన ఇల్లు లబ్ధిదారులతో మాట్లాడి తొందరగా మార్కౌట్ ఇచ్చి బేస్మెంట్ లెవెల్ కి తీసుకురావాలని అదేవిధంగా రెండో దశలో మంజూరైన లెవెల్1లిస్టు త్వరగా వెరిఫై చేయాలన్నారు. అనర్హులు ఎవరైనా ఉంటే తొలగించి ఎల్1లిస్టు ఫైనలైజ్ చేసి ఈనెల 25 లోపు పంపించాలని ఎంపీడీఓలను కోరారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ కౌసల్య దేవి మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ పని దినాలను పెంచాలని మార్చి 31 వరకు లేబర్స్ మొబిలైజేషన్ చేసి టార్గెట్ పూర్తి చేయాలని అన్నారు. జిల్లా పంచాయతీ అధికారి కల్పన మాట్లాడుతూ మండలాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని, డంపింగ్ యార్డ్ వైకుంఠధామాలు పల్లె ప్రకృతి వనాలను ఎప్పటికప్పుడు ప్రాపర్ మెయింటినెన్స్ చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ఇ, డిప్యూటీ ఈఈలు, విద్యుత్ శాఖ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# రెప్పపాటులోనే ప్రమాదాలు

## రోడ్డుపై పడవేసిన చెత్త రాళు -పట్టించుకోని సెక్రటరీ.



తల్లాడ/మార్చి19(జర్నలిస్ట్ వార్త): తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా చెత్త, చెదారం రాళ్లు,కుప్పలుగా పోశారు. ఈ విధంగా చెత్తా చదరం రోడ్డుకిరుపక్కల పోయటం వలన ప్రజల అనారోగ్యాలకు గురి అవుతున్నారు, ఇంత జరుగుతున్న గ్రామ సెక్రెటరీ మాత్రం నాకెందుకులే అన్నట్టుగా వ్యవహరిస్తున్నాడు. ఇప్పటికైనా గ్రామ సెక్రెటరీ స్పందించి రోడ్డుపై ఉన్నటువంటి చెత్త, రాళ్లను శుభ్రం చేయించవలసిందిగా ప్రజలు, ఆర్ అండ్ బి అధికారులను, గ్రామ సెక్రెటరీ నీ వేడుకుంటున్నారు , ఇప్పటికైనా అధికారులు స్పందించి భవిష్యత్తులో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ప్రజల ప్రాణాలను కాపాడవలసిందిగా ఆవేదానవ్యక్తం చేశారు.ప్రజలు నీడ కోసం చెట్ల కింద నిలబడదాం అంటే ఎక్కడ చుసినా, చెట్టు లేని పరిస్థితి హరితహారం పేరుతో వేల సంఖ్యలో చెట్లు నాటిన చెట్టులేని పరిస్థితి బిల్లుపాడు గ్రామంలో కనిపిస్తూ ఉన్నది ఇప్పటికైనా ఉన్నత అధికారులు తెలుసుకొని చర్యలు తీసుకోవాలని, అంతేకాకుండా డ్రైనేజీ కట్టించిన ప్రయోజనం లేకుండా బూడిపోయిన బిల్లుపాడు గ్రామంలో డ్రైనేజీ పరిస్థితి అధ్వానంగా ఉన్నది, మోరి ఉంటే పొంగ కనపడకుండా పూర్తిగా మట్టి పేరకపోవడంతో పూడిక తీయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న బిల్లుపాడు సెక్రటరీ,చెత్త చెదారం తో అపరి శుభ్రం గా ఉన్న పరిస్థిలు చూసి ప్రజలు అవాక్కు అవుతున్నారు. నిత్యం ప్రజా రద్దీ తో ఉండే దేవరపల్లి జాతీయ రహదారి ఎనిమిదో నెంబర్ కోత వేటులో ఉన్న బిల్లుపాడు గ్రామ పరిస్థితి ఇక పల్లెల్లో పారిశుద్ధ్య పరిస్థితి ఏ విధంగా ఉంటుంది అని బహిరంగంగా చేర్చించు కుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పేరుకు పోయిన చేత్త చెదారం తొలిగించి శుభ్రంగా ఉంచాలని ప్రజలు కోరుకుంటున్నారు.





# శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయానికి 150 కేజీల బియ్యం అందజేత



**గణపురం/ మార్చి19(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతా రామచంద్ర స్వామి దేవాలయం లో ఏప్రిల్ 6తారీకు ఆదివారం జరగబోయే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి మండల కేంద్రంలోని వెలుతుల్లపల్లి గ్రామం వాస్తవ్యులు దుగ్యాల నర్సింగరావు,కాలువ ఆనందం గణపురం వాస్తవ్యులు వెంకటేశ్వర రాజు( మెకానిక్) 150 కేజీల బియ్యాన్ని బుధవారం ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ కి అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ముసునూరు నరేష్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# 3 లక్షల96 వేలు పలికిన రాయపర్తి అంగడి



రాయపర్తి/మార్చి19(జర్నలిస్ట్ వార్త): మండల కేంద్రంలో ప్రతి గురువారం నిర్వహించే వారాంతపు సంత(అంగడి) 2025-2026 వేలం పాటను బుధవారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ ముల్కనూరి శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేలం పాటలో ఎండీ ఉస్మాన్, థౌడిశెట్టి రామా రావు,పురం అనిల్,పాలకుర్తి ప్రభాకర్, ఉపాసి రాంనర్సయ్య, చిన్నాల ధనుంజయ్, సూరయ్య పాల్గొనగా వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన చిన్నాల భద్రాద్రి 396000 రూపాయలకు వేలం పాటలో అంగడిని దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వల్లే వినోద్, కారోబార్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# మాతృభాషపై ఆసక్తి చూపాలి





**సత్తుపల్లి/మార్చి19(జర్నలిస్ట్ వార్త):** మాతృభాషపై ఆసక్తి చూపాలని విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం విద్యార్థులను బృందాలుగా ఏర్పాటు చేసి క్విజ్ పోటీ నిర్వహించారు. విజేతలకు ప్రథమ ,ద్వితీయ బహుమతులతో పాటు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వశాంతి విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థులకు వారి తెలుగు భాష ఉపాధ్యాయులు( కవి), రామిశెట్టి వెంకటరమణమూర్తి గత ఎనిమిది నెలలుగా వివిధ రకాల పోటీలు నిర్వహింస్తున్నవిషయం తెలిసిందేన్నారు. తెలుగు భాషపై పోటీలలో విజేతలకు విశ్వశాంతి పాఠశాలలో బహుమతులు అందజేశామన్నారు.తెలుగు భాషాభివృద్ధికి విద్యార్థుల ప్రోత్సాహంలో భాగంగా ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి వివిధ రకాల అంతర్గత పరీక్షలు నిర్వహింస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం



రాయపర్తి/మార్చి19(జర్నలిస్ట్ వార్త):రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు అబివృద్దే కాంగ్రెస్ పార్టీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదుల కంటి రవీందర్ రెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో మాదిగల చిరకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ, 42 శాతం బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తూ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదం తెలుపడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ శ్రేణులు సీఎం రేవంత్ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్లఝాన్సీ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి తెలిపి బాణా సంచా కాల్చి,మిఠాయి లు పంచుకొని స%శీ%బారాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకు న్నారని అన్నారు.ఈకార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్, మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ కందికట్ల రాజయ్య, సీనియర్ నాయకులు కృష్ణమాచార్యులు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య,మండల పార్టీ ఉపాధ్యక్షులు భూక్యా సమయ్య,వల్లాపు కుమార్ రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్, ఉళ్లేంగుల యాదగిరి, ఉళ్లేంగుల నర్సయ్య,ముద్రబొయిన వెంకటేశ్వర్లు,చెవ్వ కాశి నాదం,గారే భిక్షపతి,ఐత సాంబయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కడియం శ్రీహరిని విమర్శిస్తే ఊరుకునేది లేదు

## -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రపు ప్రసాద్



ధర్మసాగర్/మార్చి19(జర్నలిస్ట్ వార్త):స్టేషన్ఘ నపూర్ నియోజిక వర్గం ఎమ్మెల్యే కడియం శ్రీహరి అభివృద్ధి ధ్యేయంగా వనిచేస్తున్నారని కడియం శ్రీహరిని విమర్శిస్తే ఊరుకునేది లేదు అని హనుమకోండ జిల్లా ధర్మసాగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్రపు ప్రసాద్ అన్నారు.ధర్మసాగర్ మండలకేంద్రములో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనేల 16న జరిగిన భారీ బహిరంగ సభను జీర్ణించుకోలేని బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే డా రాజయ్య, తదితరులు కడియం శ్రీహరిపై విమర్శలు చేయటం ఖండిస్తున్నామని అన్నారు. స్టేషన్ మనవూర్ నియెజిక వర్గం అభివృద్ధి కోసం కాం గ్రెస్ పార్టీలోకి వచ్చి 790 కోట్ల రూపాయలతో నియోజిక వర్గంను అభివృద్ధిలోకి తీసుక పోవటం జరుగుతుందని అన్నారు.వది సంత్సరలు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా పని చేసిన రాజయ్య నియోజకవర్గ ఎక్కడ అబివృద్ధి చేశారని అన్నారు దేవాదుల ద్వారా నియోజిక వర్గంకు తదితర ప్రాంతాలకు సాగునీరు అందించిన మనక కడియం శ్రీహరి అన్నారు.కమిషన్ల పేరుతో వని చేసే రాజయ్య కడియం శ్రీహరిపై ఆరోవణలు చేసే నైతిక హక్క రాజయ్యకు లేదని అన్నారు.కడియం పై అనవసరమైన ఆరోవణలు ఇకమీదట చేస్తే సహించేది లేదని అన్నారు.ఈకార్యక్రమములో కాంగ్రెస్ నాయకులు తోట నాగరాజు బోడ్డు కుమార్,రామ్ రెడ్డి వెంకటిరెడ్డి లెనిన్,,కునూర్ రాజు, బొడ్డు వాసుదేవ్ దుర్గయ్య మంద ఆరోగ్యం తదితరు పాల్గోన్నారు.

# ఖో ఖో పోటీలకు ఎంపికైన టీచర్ చాగంటి ఆనంద్

**టేకుమట్ల/మార్చి19(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర స్థాయి ఖో ఖో క్రీడ ఎంపికలో చాగంటి ఆనంద్ ఎంపికయ్యారు. బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. జాతీయస్థాయి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఖో ఖో పోటీలకు ఎంపికైన చాగంటి ఆనంద్ తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున ఈనెల21 నుండి 24 వరకు న్యూఢిల్లీలో జరుగు జాతీయ స్థాయి సివిల్ సర్వీసెస్ ఖో ఖోపోటీలలో పాల్గొంటారని తెలిపారు.జాతీయస్థాయి సివిల్ సర్వీసెస్ ఖో ఖో పోటీలకు ఎంపికైన చాగంటి ఆనంద్ విద్యార్థి దశలో అనేక రాష్ట్రస్థాయి , జాతీయస్థాయి పోటీలలో పాల్గొనడం జరిగింది అని, పాఠశాల విద్యార్థులకు క్రీడా మెలకువలు నేర్పుతూ క్రీడలలో పాల్గొని, జాతీయ స్థాయికి ఎంపిక కావడం గొప్ప విషయం అని, జాతీయస్థాయి సివిల్ సర్వీసెస్ ఖోఖోపోటీలకు ఎంపికైన టీచర్ చాగంటి ఆనంద్ ను జిల్లా డి వై స్ ఓ చిర్రా రఘు,పి ఆర్ టి యు తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆరె రాకేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బుచ్చిరాములు, పి ఈ టి ఏ టి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టికొప్పుల సురేష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం,వివిధ జిల్లా క్రీడా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు,మండల ప్రజాప్రతినిధులు,ప్రజలు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్ లో జనవరి 23 24 తేదీల్లోజరిగినఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ లో ఎప్పికైనా ఆనంద్ మకొండ జిల్లా కాజీపేట మండల కేంద్రానికి చెందిన చాగంటి ఆనంద్ ఎస్ ఎఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ గా జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రం లోని ఉన్నత పాఠశాల లో టీచరుగా పనిచేస్తూ,ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ రాష్ట్ర స్థాయి ఖో ఖో ఎంపికలో పాల్గొని, అత్యుత్తమ



క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి జాతీయస్థాయి సివిల్ సర్వీసెస్ ఖో ఖో పోటీలకు ఎంపికైనట్లు జెడ్పిహెచ్ఎస్ టేకుమట్ల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి చిధిరాల సుధాకర్ సంతోషాన్ని వ్యక్త పరిచారు.

# లింగ నిర్ధారణ పరీక్ష చట్టరీత్యా నేరం

## -జిల్లా వైద్య ఆరోగ్యం శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్



భూపాలపల్లి/మార్చి19(జర్నలిస్ట్ వార్త): లింగ నిర్ధారణ పరీక్ష చట్టరీత్యా నేరమని పరీక్ష చేయించిన వారు, చేసిన వారు,ప్రోత్సహించిన వారు,శిక్షార్హులు అవుతారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ స్పష్టం చేశారు.జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు,జిల్లాలో ప్రస్తుతం 14 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని ఇందులో ఐదు ప్రభుత్వాధీనంలో 9 ప్రైవేట్ సెంటర్లో పనిచేస్తున్నాయని తెలిపారు లింగ నిర్ధారణ పరీక్షల నిరోధంపై దృష్టి పెట్టాలన్నారు. పరీక్షలు చేయకూడదని లింగ నిద్దరణ పరీక్ష నిషేధ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు అలా చేసిన చేయించి ప్రోత్సహించిన వారికి మూడేళ్లు జైలు శిక్షతోపాటు రూపాయలు 50 వేల జరిమానా విధిస్తారని ఆచరించారు ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే 944 0 586 98 2 నంబరుకు సమాచారం అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ కవిత గైనకాలజిస్టు, డాక్టర్ సురేందర్ పీడియాట్రిషన్, సోషల్ వర్కర్లు, డెమో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి





భూపాలపల్లి/మార్చి19:(జర్నలిస్ట్ వార్త): విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని డీఈఓ రాజేందర్, జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీనివాస్ అన్నారు. గొల్ల బుద్దారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అందరూ చదవాలి అందరూ ఎదగాలి అనే ప్రేరణ కరపత్రాన్ని విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు కృషి, పట్టుదలతో ముందుకు సాగితే భవిష్యత్తును సాధించగలరని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సంతకం చేసిన "అందరూ చదవాలి, అందరూ ఎదగాలి" అనే ప్రేరణ కరపత్రాన్ని విద్యార్థులకు అందజేశారు. అదేవిధంగా, వారి చదువుకు తోడ్పడేలా పరీక్షాప్యాడ్, పెన్నులు కూడా పంపిణీ చేశారు. అనంతరం కలెక్టర్ 10వ తరగతి విద్యార్థులకు వ్రాసిన అందరు చదవాలి ... అందరూ ఎదగాలి అనే ప్రేరణ కరపత్ర సందేశాన్నిసిరి 10వ తరగతి విద్యార్థులకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రాజ్ గోపాల్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు లక్ష్మీనారాయణ, తిరుపతి రెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ సునీత, విద్యార్థుల తల్లిదండ్రులు, తొమ్మిదవ తరగతి విద్యార్థులు మరియు డిఎన్టిపిఎస్ ప్రధానోపాధ్యాయులు సుహాసిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆ పనిచేస్తే... ఆయన కాళ్లు కడిగి ఆ నీళ్లు నా నెత్తిన చల్లుకుంటా : జగదీశ్ రెడ్డి

**సూర్యాపేట మార్చి19(జర్నలిస్ట్ వార్త):** బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. సూర్యాపేటలో పంటలు ఎండిపోతున్నాయని, ఎండిపోయిన పంటలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి రూ. 30వేలు పరిహారంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంకా మాట్లాడుతూ, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూర్యాపేటకు ఎస్ఆర్ఎస్పీ దేవాదుల ప్రాజెక్ట్ నీళ్లు తీసుకొస్తే ఆయన కాళ్లు కడిగి ఆ నీళ్లు తన నెత్తిన చల్లుకుంటానని అన్నారు. ప్రభుత్వం, మంత్రులు చేతగాని మాటలు మాట్లాడుతున్నారని ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి విమర్శించారు. పరిపాలన చేతగాక వ్యక్తిగతంగా దుర్భాషలాడుతున్నారని ఆయన ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ అధికారం చేపట్టాక అన్ని వర్గాల వారు ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ విజయం సాధించడం ఖాయమని జోస్యం చెప్పారు. ఎందుకంటే కాంగ్రెస్ సర్కార్‌పై రైతులు, నిరుద్యోగులు, మహిళలు ఇలా అందరూ అసహనంతో ఉన్నారన్నారు. కాగా, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను జగదీశ్ రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కొనసాగుతున్న బడ్జెట్ సమావేశాలు ముగిసేవరకు ఆయనపై సస్పెన్షన్ ఉంటుంది.

# ఓటరు జాబితా రూపకల్పన, నవీకరణకు రాజకీయ పార్టీల సహకారం అవసరం

## - జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ





భూపాలపల్లి/మార్చి19(జర్నలిస్ట్ వార్త):ఓటరు జాబితా రూపకల్పన, నవీకరణకు రాజకీయ పార్టీల సహకారం అవసరమని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటరు జాబితా పరిశుద్ధత చాలా ముఖ్యమైనదని, అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్యత అందరిదీ అని ఆయన సూచించారు.గత సంవత్సరం నవంబర్ నుండి ఈ నెల 18వ తేదీ వరకు నూతన ఓటరు నమోదుకు ఫారం 6 ద్వారా 1040 దరఖాస్తులు రాగా 973 విచారణ పూర్తి చేశారని, 67 పెండింగ్ ఉన్నాయని తెలిపారు. ఫారం 7 కు 859 రాగా 791 విచారణ జరిగిందని 68 పెండింగ్ ఉన్నట్లు తెలిపారు. చిరునామా మార్పు కు 950 దరకాస్తులు వచ్చాయని వాటిలో 916 విచారణ పూర్తి కాగా 34 పెండింగ్ ఉన్నాయన్నారు. కరెక్షన్స్ కొరకు 1962 దరఖాస్తులు వచ్చాయని వాటిలో ఇప్పటి వరకు 1846 విచారణ పూర్తి కాగా 116 పెండింగ్ ఉన్నట్లు తెలిపారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాభితా తయారుకు రిటర్నింగ్ అధికారి ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు బూతు స్థాయి ఎజెంట్లును నియమించి జాభితా అందచేయాలని సూచించారు. ఫారం 7 ద్వారా నోటీస్ జారీ తదుపరి మాత్రమే ఓటు హక్కు తొలగించాలని, సుమోటో గా తొలగించడానికి అవకాశం లేదని తెలిపారు. అర్హులైన ఓటర్లను జాబితాలో చేర్చడం, రెండు ఓట్లున్న ఓటర్లను తొలగించే ప్రక్రియలో రాజకీయ పార్టీలు తమ కార్యకర్తల ద్వారా సరైన ఓటరు వివరాలను అందించేందుకు ముందుకు రావాలని, ఈ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా సహకరించాలని ఆయన సూచించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు కాబట్టి, ప్రతి అర్హుడు ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, ఇమామ్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హంటర్ రోడ్డులో జాగ్రత్త

**- పట్టపగలే చుక్కలు చూపిస్తున్న టిప్పర్ లారీలు - అవస్థ పడుతున్న స్థానికులు వాహనదారులు**
**- రోడ్డుపై అక్కడక్కడ మట్టి ముద్దలు పడుతున్నా - ఆదమరిచి ప్రయాణించారా ఇక అంతే సంగతి**

**వరంగల్/మార్చి19(జర్నలిస్ట్ వార్త):**
వరంగల్ జిల్లా సమీపంలోని హంటర్ రోడ్డు ప్రమాదకరంగా తయారయింది. ఎంతలా తయారైందంటే ఇతర వాహనదారులు ఆ దారిలో ప్రయాణం చేయాలా? వద్దా? అని ఆలోచించేంతలా తయారైందని చెప్పాలి. భద్రకాళి చెరువులో పూటికతీత పనులు ప్రారంభించిన సంగతి తెలిసిందే. చెరువులో వెలబడుతున్న సారవంతమైన మట్టిని తరలించేందుకు అధికారులు ఇటుక పెట్టి వ్యాపారస్తులకు వీలు కల్పిస్తూ అనుమతులు జారీ చేశారు. గతంలో ఎలాంటి పర్మిషన్స్ లేకుండా ఇటుక బట్టీలు ఏర్పాటు చేసుకుని, గ్రామీణ ప్రాంతాల్లో చెరువులను టార్గెట్ చేసి అక్రమంగా మట్టిని తరలించిన సందర్భాలు ఉన్నాయి. ఈ క్రమంలో సంబంధిత అధికారులు పలుమార్లు వారిపై పెనాల్టీలు విధించి, కేసులు మోపిన సందర్భాలు ఉన్నాయి. భద్రకాళి చెరువు పూటికతీత పనులు ప్రారంభించి, మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తుంటే పూటికతీత పనులు ఇటుక బట్టీల వ్యాపారస్తుల కోసమే ప్రారంభించినట్లుగా అనిపిస్తుందని వరంగల్ ప్రజానీకం మాట్లాడుకుంటుంది. ఎంతో సారవంతమైన మట్టిని రైతులు ఉపయోగించుకోవాల్సిన పరిస్థితి. ఇటుక బట్టీల యాజమానులు ఆ మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. ఒకటా రెండా లెక్కించడం వీలులేని విధంగా వందలాది లారీలు హంటర్ రోడ్డులో తిరుగుతూ మట్టిని తరలిస్తున్నాయి. అవకాశం వచ్చినప్పుడే ఆ పరిస్థితిలను వారికి అనుకూలంగా మార్చేసుకున్నారు. ఇప్పుడు అధికారులు జారీ చేసిన అనుమతి వారికి ఉక్కు కవచంలా మారింది. వరంగల్ మహానగరం లోని ప్రజలతోపాటు ఖమ్మం, కరీంనగర్, అదాలత్ కోర్టు, కాజీపేట, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్ కార్యాలయాలు, హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులంతా ఆ దారిలోనే ప్రయాణించాలి. ఎప్పుడూ భయపడని ప్రయాణికులంతా ప్రస్తుతం ఆ దారిలో ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం చేస్తున్నట్లు ప్రయాణికులు చెబుతున్నారు. హంటర్ రోడ్డులో ప్రయాణికులతో పాటు స్థానిక ప్రజలకు సైతం మట్టి లారీలు చెమటలు పుట్టిస్తున్నాయి. ఇంకా చెప్పాలంటే ఆర్టీఏ కార్యాలయ



సమీపంలో నివాసం ఉండేవారు, వ్యాపారస్తులు మరీ భారంగా బ్రతికేస్తున్నారు. వందలాది లారీలు వరుసగా తిరుగుతుంటే వాటి ద్వారా వెలువడుతున్న (డస్టు) దుమ్ము వ్యాపార స్థలాలు, నివాసపు ఇళ్ళులపై పేరుకు పోయి ప్రజలు, వ్యాపారస్తులు అధికంగా ఇబ్బంది పడుతున్నారు. ఆర్టీఏ కార్యాలయ సమీపంలో నివాసముండేవారు ఇళ్లల్లో నుంచి బయటకు వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి చోటు చేసుకుంది. లైసెన్స్, రిజిస్ట్రేషన్స్ వంటి అవసరాలరీత్యా ఆర్టీఏ కార్యాలయం వెళ్లాలంటే లబ్ధిదారులు నిరాకరించి పరిస్థితి దాపురించింది.





## మట్టిని తరలించేది పట్టపగలేనా?

హైదరాబాద్ తరువాత అంతటి ప్రసిద్ధిగాంచిన పట్టణంగా పేరొందిన వరంగల్ మహానగరం సమీపంలో ఇటుక బట్టీల వ్యాపారస్తులు పట్టపగలే మట్టిని తరలిస్తున్నారు. లారీల కారణంగా ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, ప్రజలు పట్టపగలు మట్టి రవాణా ఏంటని ప్రశ్నించగా కలెక్టర్ పర్మిషన్ ఇచ్చారని లారీ డ్రైవర్లు దబాయిస్తున్నారు. ప్రయాణం చేయాలంటే లారీల కారణంగా భయమేస్తుందని ఆటో యూనియన్ వారు ఆరోపిస్తున్నారు. ఎంతోమంది సహజీవనం కోసం ప్రయత్నాలు చేసే వారికి మట్టి రవాణా అడ్డుగా తయారైందని చెబుతున్నారు. ఇలాంటి మట్టి రవాణా రాత్రుల్లో, ప్రజలు నిద్రించే సమయంలో అనుమతులు జారీ చేయాలి తప్ప ప్రజల బ్రతుకు తెరువును దెబ్బతీసే విధంగా అనుమతులు జారీ చేయడం సరైంది కాదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ప్రయాణికులు, స్థానికులు వీలైతే జాగ్రత్తగా వెళ్లాలి

ఎలాగూ పట్టపగలు మట్టిని తరలించేలా కలెక్టర్ అనుమతులు ఇచ్చారని లారీ డ్రైవర్లు చెబుతున్నారు. అలాంటప్పుడు ఇచ్చిన అనుమతులను వ్యతిరేకించడం సాధ్యమయ్యే పని కానప్పుడు జాగ్రత్తలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండటం మంచిదని స్థానికులు భావిస్తున్నారు. కాస్త లారీ డ్రైవర్లు ఇతరులు ప్రయాణం చేస్తున్నప్పుడు సాటి వ్యక్తులుగా కాస్త కనికరం చూపించి ప్రయాణిస్తే బాగుంటుందని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పీఎం శ్రీ అభివృద్ధి పనులను పరిశీలించిన భూపాల్ పల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**భూపాలపల్లి/మార్చి19(జర్నలిస్ట్ వార్త):**పీఎం శ్రీ అభివృద్ధి పనులను బుధవారం మండలం, ఎడ్లపల్లి పాఠశాలమొదటి అంతస్తులో నిర్మిస్తున్న సైన్స్ ల్యాబ్, మరుగుదొడ్ల నిర్మాణం పనులను,ఆర్ ఓ ప్లాంటును భూపాలపెల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు.అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడారు.పాఠశాల మొదటి అంతస్తులో కిటికీ డోర్స్, గ్రిల్స్ తలుపులు ఏర్పాటు చేయాలని కోరగా ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిఎం శ్రీ పథకం ద్వారా పాఠశాలలో కొనసాగుతున్న పనులలో వేగం పెంచాలని, నాణ్యమైన సామగ్రిని ఉపయోగించాలని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. వచ్చే విద్యాసంవత్సరంలో విద్యార్థుల అడ్మిషన్లను పెంచేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూర్ణచందర్ రావు, తహసీల్దార్ రవి కుమార్, ఎంపీడిఓ శ్యాం సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పర్యటించిన వరంగల్ డిఎంహెచ్ఓ డాక్టర్ బి. సాంబశివరావు



వరంగల్/మార్చి19(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా పైడిపల్లి, బొల్లికుంట, గాడిపెల్లి ఆయుష్మాన్, ఆరోగ్యం మందిరాలలో బుధవారం వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు పర్యటించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవలు, పాటించాల్సిన సమయపాలనపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని, మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ పరీక్షలు చేయించి, తగు చికిత్సలు అందించాలన్నారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ, ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వస్తే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవఖానాలు ప్రజల ఆరోగ్య అవసరాలకే నిర్మించారని అన్నారు. అందువల్ల సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని ఆదేశించారు. వైద్యాధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎండాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, అంటువ్యాధులు పట్ల ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. ఎలాంటి వ్యాధులకు గురి కాకుండా వెంటనే వారికి తగిన చికిత్సలు అందించాలని కోరారు. వారి వెంట పల్లె దావాఖాన డాక్టర్ మౌనిక, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఎల్డి కంప్యూటర్ నాగరాజు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీఎఫ్ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు పాదపూజ



పర్వతగిరి/మార్చి19(జర్నలిస్ట్ వార్త): ఆర్డీఎఫ్ రోళ్లకల్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు బుధవారం హాల్ టికెట్ల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు కూస రాజు ఎగ్జామ్స్ పాడ్స్, పెన్నులు, కొండపెల్లి శ్రీనివాస్ విద్యార్థులందరికి చేతి గడియారలు డొనేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ భాషబోయిన రాములు అసిస్టెంట్ హెచ్ఎం ఇ. రమేష్, ప్రైమరీ ఇంచార్జ్ జె. బాలరాజు పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొని, విద్యార్థులందరికి ఆశీస్సులు మరియు అభినందనలు తెలిపారు.

# రుణాలు చెల్లించాలంటూ రైతులకు మెసేజ్

**- డిసిసిబి బ్యాంకులో లోన్లు తీసుకున్న రైతులకు ఫోన్లు**
**- చెల్లింపులు చేయించుకుంటున్న అధికారులు**
**- రుణమాఫీపై సందేహాలు**



పర్వతగిరి/మార్చి19(జర్నలిస్ట్ వార్త): మా బ్యాంకులో ఫలానా అకౌంట్ ద్వారా పంట రుణం తీసుకున్నారని వడ్డీతో కలిపి ఇంత మొత్తం అయిందని తిరిగి చెల్లించాలని కోరుతూ పలువురు రైతులకు మెసేజ్ లు వస్తున్నాయి. డిసిసిబి బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న రైతులకు మెసేజ్ రావడంతో పాటు బ్యాంకు అధికారులు, సిబ్బంది ఇండ్లకు వచ్చి రైతులు తీసుకున్న రుణాలకు సంబంధించి అసలు లేదా వడ్డీ ఏదో ఒకటి చెల్లించాలని చెప్తున్నారు. గతంలో రుణమాఫీ లాంటి పరిస్థితులు లేని పక్షంలో బ్యాంకు అధికారులు ఇండ్లకు వచ్చి పంట రుణాలు వసూలు చేసేవారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేపట్టి మాఫీ అయిన రైతులకు నూతనంగా మళ్ళీ పంట రుణాలు ఇచ్చింది. దీంతో కొందరికి బ్యాంకుల ద్వారా మెసేజ్లు వస్తున్నాయి. మీరు తీసుకున్న పంట రుణానికి సంబంధించి వడ్డీతో కలిపి ఇంత మొత్తం అయిందని, వడ్డీ అయినా అసలు అయినా కట్టి బ్యాంకులు అందించే సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ మెసేజ్లు వస్తున్నాయి. కొందరు అధికారులు రైతుల ఇళ్ల వద్దకు రావడంతో రైతులు వడ్డీ వరకైనా చెల్లిస్తున్నారు. డిసిసిబి బ్యాంకుల్లో తీసుకున్న పంట రుణాలు లక్షల్లో పే రుకుపోతుండడంతో బ్యాంకుల మనుగడ కష్టంగా మారింది. ఎన్నికల సమయంలో ప్రతి పార్టీ రుణమాఫీనే ప్రధాన అంశంగా ఎన్నుకుంటుంది. దీనిలో భాగంగా ఏ పార్టీ గెలుపొందిన తమ పంట రుణాలకు సంబంధించి రుణమాఫీ చేస్తారని రైతులు ఆశిస్తారు. దీనిలో భాగంగానే గత టీఆర్ఎస్ ప్రభుత్వం లో కొంతమేర రుణమాఫీ కాగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మిగతా రుణాలు సైతం మాఫీ చేసింది. దీంతో రైతులు కొత్త రుణాలు తీసుకున్నారు. కానీ ఈసారి బ్యాంకర్లు నిర్లక్ష్యం వహించకుండా రైతుల పంట రుణాలకు సంబంధించి ఎప్పటికప్పుడు మెసేజ్ల ద్వారా ఫోన్ల ద్వారా రైతులను అప్రమత్తం చేస్తున్నారు. సకాలంలో వడ్డీ లేదా అసలు చెల్లించకుంటే బ్యాంకులు అందించే సబ్సిడీకి అర్హులవుతారని అవగాహన కల్పిస్తున్నారు. దీంతో రైతులు వచ్చేసారి రుణమాఫీ అవుతుందా..? లేదా..? అనే మీమాంసలో పడ్డారు. ఎక్కువగా పంట రుణాలు అంటేనే మాఫీ జరుగుతాయని రైతులు భావిస్తారు ప్రస్తుత పరిస్థితుల్లో బ్యాంకర్లు వడ్డీ అసలు వసూలు చేస్తుం డడంతో భవిష్యత్తు రుణమాఫీపై పలు సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

# పదవ తరగతి విద్యార్థులకు విజయోస్తు




పర్వతగిరి/మార్చి19(జర్నలిస్ట్ వార్త): జడ్పిహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలో 2024- 25 పదవ తరగతి చదివి ఈనెల 21 నుండి పబ్లిక్ పరీక్షలు రాయబోయే విద్యార్థులకు ఆ పాఠశాల 9వ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులు బుదవారం విజయోస్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. హెచ్ ఎం పాక రమేష్ బాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, ప్రధాన వక్తగా ఇదే పాఠశాలలో చదువుకొని ఎథికల్ కెరీర్ గైడెన్స్ సంస్థకు చైర్మన్ అయినటువంటి గూడెల్లి శివప్రసాద్ సమాజంలో విద్యార్థుల పాత్ర మరియు తల్లిదండ్రుల బాధ్యత గురించి సుదీర్ఘ ఉపన్యాసం ఇచ్చారు. విద్యార్థులు అనవసర విషయాల పట్ల ఆసక్తి తగ్గించి తన భవిష్యత్తు కెరీర్ గురించి కష్టపడాలని సూచించారు.. ఈ పాఠశాల విద్యార్థులకు ఉచిత కెరీర్ గైడెన్స్ అందిస్తానని ఈ పాఠశాలను దత్తత తీసుకొని ఈసిజి అమలు పరుస్తానని తెలిపారు. మరో అతిథి మండల విద్యాశాఖ అధికారి జి లింగారెడ్డి గారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం వల్ల తల్లిదండ్రుల్లో ప్రభుత్వ బడుల పట్ల సానుకూల ప్రభావం పడుతుందని తద్వారా విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని ఆశించారు. కార్యక్రమం ఆశాంతం గురుపాద స్తోత్రం, తల్లిదండ్రుల పాద పూజ నిర్వహించి విద్యార్థుల విజయాన్ని కాంక్షిస్తూ తల్లిదండ్రుల చేత హాల్ టికెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 50 మంది తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కే శ్రీధర్, మనోహర్,పరుషరాములు, డాక్టర్ ఎం భాస్కర్, శాంతికిరణ్, రాధాకృష్ణ కుమారి, రజిత, తిరుమల ,రేఖ, డి రవి కుమార్ ఎస్ రవీందర్ బి తిరుపతి,డాక్టర్ ఎం రాజలక్ష్మి మరియువిద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పంటలు ఎండుతున్న పట్టించుకోని కాంగ్రెస్..

**పంటలు ఎండకముందే నీరు అందించాలి.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్..**
**నీరున్న ఎలావాడుకోవాలో తెలియని స్థితిలో కాంగ్రెస్ ఉంది..**
**మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు..**
**ఎండిన వరి కంకులతో నీరసన తెలిపిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సిలు..**



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
తెలంగాణలో రాష్టంలో పంటలు ఎండుతున్న,ప్రాజెక్టులో నీరు ఉన్నాకూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి నీటిని ఎలా వాడుకోవాలో తెలియకుండా అన్యాయంగా రైతన్నల పంటలు ఎండబెడుతున్నారు. అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి హరీష్ రావు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సిలు శాసన సభ,శాసన మండలి ఆవరణలో ఎండిన వరి కంకులతో రైతనలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వంపై నీరసన తెలియ జేస్తూ రైతన్నలకు వెంటనే నీరు వదలాలి అని డిమాండ్ చేశారు.

## గేట్ ఫలితాలలో సత్తా చాటిన తెలుగు విద్యార్థి

**మార్చి19(జర్నలిస్ట్ వార్త):**
దేశంలోని ఐఐటీలు సహా పలు ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ఎం.టెక్, పిహెచ్‌డి కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్(గేట్) ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలలో తెలుగు విద్యార్థి సత్తా చాటారు. డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెస్ట్ పేపర్‌లో శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆమంచర్లకు చెందిన డాక్టర్ సాదినేని నిఖిల్ చౌదరి ఆలిండియా ప్రథమ ర్యాంకుతో మెరిశారు. 100 మార్కులకు గాను 96.33 మార్కులు సాధించారు.ప్రస్తుతం నోయిడాలోని ఎక్స్‌పర్ట్‌డాక్స్ అనే సంస్థలో ఇన్ఫర్మేటిక్స్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. ఫిబ్రవరి 1,2,15,16 తేదీలలో ఈ పరీక్షలు జరుగగా ఇటీవల ప్రాథమిక కీ విడుదల చేసిన ఐఐటీ రూర్కీ అధికారులు బుధవారం ఫలితాలను విడుదల చేశారు. మొత్తం 30 సబ్జెక్టులుక గేట్ నిర్వహించిన విషయం తెలిసిందే. దేశవ్యాప్తంగా మొత్తం 8.37 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా, సుమారు 80 శాతం మంది పరీక్షకు హాజరైనట్లు అంచనా. స్కోర్ కార్డులను మార్చి 28 నుంచి మే 31 వరకు డౌన్‌లోడ్‌కు అందుబాటులో ఉంచనున్నారు.

## సునీతా విలియమ్స్‌కు ఎపి అసెంబ్లీ అభినందనలు

**అమరావతి,మార్చి19(జర్నలిస్ట్ వార్త):** 9 నెలల పాటు- అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుని భూమ్మీదకు చేరుకున్న భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్, మరో వ్యోమగామి బుచ్ విల్మోర్‌లకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ అభినందనలు తెలిపింది. వీరిద్దరూ భూమిపైకి సురక్షితంగా తిరిగి రావడం శుభపరిణామమని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. వ్యోమగాముల జీవితం మానవాళికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అంతరిక్ష రంగంలో సునీత ప్రదర్శించిన ధైర్య సాహసాలు, ఆమె పరిశోధనలు ప్రశంసనీయమన్నారు. భారత సంతతి వ్యోమగామి సునీత విలియమ్స్ బృందం సురక్షితంగా భూమ్మీదకు చేరుకోవడంపై ప్రపంచవ్యాప్తంగా సంతోషం వెల్లివిరుస్తోంది. ఈ నేపథ్యంలో ఆంధప్రదేశ్ శాసనసభ కూడా సునీత విలియమ్స్ బృందానికి అభినందనలు తెలిపింది. సునీత విలియమ్స్ ఈరోజు భూమి పైకి సురక్షితంగా తిరిగి రావటం శుభపరిణామని శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు.సునీతకు ఇది మూడో అంతరిక్ష యాత్ర. వివిధ కారణాల రీత్య ఈసారి ఆమె ఏకంగా 286 రోజులు అంతరిక్షంలో ఉండిపోవాల్సి వచ్చింది. దీంతో, ఆమె మొత్తం 608 రోజులు అంతరిక్షంలో గడిపిన ఘనత సాధించారు. ఇది యావత్ మానవాళికి స్ఫూర్తిదాయకమని ఏపీ శాసన సభ స్పీకర్ వ్యాఖ్యానించారు. శాస్త్రీయ పరిశోధనలపై సునీతకు ఉన్న ఆసక్తి, పట్టుదల, క్లిష్ట పరిస్థితుల్లో ప్రాణాలను సైతం పణంగా పెట్టేందుకు వెనకాడని ఆమె ధైర్య సాహసాలు ప్రశంసనీయమని వ్యాఖ్యానించారు. మానవాళి నిరంతర ప్రగతికి ఇలాంటి ప్రయాణాలు కీలకమని అన్నారు.

## సాయం చేయడం అదృష్టం !



**తిరుమల, మార్చి19(జర్నలిస్ట్ వార్త):**
ఎవరికైనా సహాయం చేసే అవకాశం కలగడం ఒక అదృష్టంగా భావించాలి. అలాంటి అదృష్టం మనకు కలగజేసినవాళ్ళకు కృతజ్ఞతలు చెప్పాలి. అప్పుడు మనలో ఏదైనా ఇసుమంత అహంకారం ఉంటే అది కూడా ప్రక్షాళన అయిపోయి స్వచ్ఛమైన హృదయంతో నిలవగలుగుతాం. ఎవరైనా మనంచేసే సహాయాన్ని పొగడటానికి ప్రయత్నిస్తే 'ఈశ్వరార్పణం' అనే ఒక్కమాటతో సరిపుచ్చవచ్చు. అన్నదానం అనే పుణ్యకార్యాన్ని ఒక ధనికుడు, ఒక పేదవాడు కూడా చేయవచ్చు. ధనికుడు పెట్టినంత రుచికరమైన అన్నాన్ని పేదవాడు పెట్టలేకపోవచ్చు. దాన ఫలితం అన్నంరుచిని బట్టి ఉండదు. ఇంకొకడు తాను తినడానికి చాలినంత లేకపోయినా, ఉన్నదాంట్లోనుంచే ఇంకొకడి ఆకలి తీరుస్తాడు. అతడు దేవుడికి అత్యంత ప్రేమపాత్రుడు.హనుమంతుడు తన గొప్పతనం చూపడం కోసం సముద్ర లంఘనం చేయలేదు. రామదండు కోరిక మేరకు సీతాన్వేషణలో భాగంగా, అంతటి సాహసం చేశాడు. 'నువ్వు చేయగలవు... నువ్వు మాత్రమే ఈ ఘనకార్యం సాధించగలవు' అని ఆ స్వామికి, ఆయన బలాన్ని కపివీరులు గుర్తు చేశారు. వినయశీలి తన గొప్పతనాన్ని తాను ఎప్పుడూ చెప్పుకోడు! కొద్దినైపుణ్యం ఉన్నంతనే, మరికొంచెం కండబలం ఉన్నంతనే, ఏదో ఒకమార్గంలో సొమ్ము సంపాదించగానే, విర్రవీగాలని గుణం పుట్టేవాళ్లు- హనుమాన్ దివ్యరూపాన్ని గుర్తుతెచ్చుకుంటే... తమవి కుప్పిగంతులు మాత్రమేనని తెలుసుకోగలుగుతారు!

## బిల్‌గేట్స్‌తో చంద్రబాబు భేటీ

### పలు కీలక అంశాలపై చర్చ

### - ఎపి అభివృద్ధికి సహకారం అందించాలని వినతి



**న్యూఢిల్లీ,మార్చి19(జర్నలిస్ట్ వార్త):**
మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ- అయ్యారు. దిల్లీలో సుమారు 40 నిమిషాల పాటు వీరిద్దరు సమావేశం అయ్యారు. భేటీ అనంతరం బిల్‌గేట్స్‌తో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను సీఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.బిల్ గేట్స్‌తో అద్భుతమైన సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వంతో గేట్స్ ఫౌండేషన్ సహకారంపై కీలక చర్చలు జరిపాం. ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, ఉపాధి కల్పన వంటి కీలక రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ప్రిడిక్టివ్ అనలిటిక్స్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాల వినియోగంపై చర్చించాం. స్వర్ణ ఆంధప్రదేశ్-2047 దార్శనికతను సాకారం చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది. గేట్స్ ఫౌండేషన్‌తో ఈ భాగస్వామ్యం మన ప్రజలను శక్తిమంతం చేయడంతో పాటు- ఈ లక్ష్యాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుందని నేను విశ్వసిస్తున్నానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆంధప్రదేశ్ పురోగతికి బిల్ గేట్స్ తన సమయం, మద్దతు ఇచ్చినందుకు చంద్రబాబు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో భాగంగా బిల్‌గేట్స్‌తో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై బిల్‌గేట్స్‌తో చంద్రబాబు చర్చించారు. ఏపీ అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వంతో గేట్స్ ఫౌండేషన్ సహకారంపై కీలక చర్చలు జరిపామన్నారు. ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, ఉపాధి కల్పన వంటి కీలక రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాల వినియోగంపై చర్చించామంటూ చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ సాకారానికి కట్టుబడి ఉన్నామని, స్వర్ణాంధ్ర లక్ష్యాన్ని సాధించడంలో బిల్‌గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యం కీలకం కాబోతుందన్నారు. ఏపీ పురోగతికి బిల్ గేట్స్ తన సమయం, మద్దతు ఇచ్చినందుకు బిల్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. 1995 నుంచి బిల్‌గేట్స్‌తో మంచి సంబంధాలున్నాయి. ఏపీ అభివృద్ధికి బిల్‌గేట్స్ సహకారం అందించడం సంతోషంగా ఉందంటూ పోస్ట్ చేశారు. ఏపీకి రావాల్సిందిగా బిల్‌గేట్స్‌ను సీఎం చంద్రబాబు కోరారు. అమరావతి, తిరుపతిలో పర్యటించాలని కోరారు.

## మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితమే

# ఎస్సీ వర్గీకరణ ఆమోదం

### - పద్మశ్రీ మంద కృష్ణ మాదిగకి పాలాభిషేకం

### - ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జి, రాష్ట్ర నేత బిర్రు మహేందర్ మాదిగ






**వరంగల్/మార్చి19(జర్నలిస్ట్ వార్త):** ఎస్సీ వర్గీకరణ ఆమోదించడం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమేనని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎంఈఎఫ్ నాయకులు బిర్రు మహేందర్ మాదిగ అన్నారు. వరంగల్ జిల్లా కేంద్రంలోని జిడబ్ల్యూఎంసి ప్రాంగణం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంఈఎఫ్ వరంగల్ జిల్లా ఇన్చార్జి ఉదయ మాదిగ అధ్యక్షతన చేపట్టిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న మహేందర్ మాదిగ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ సుదీర్ఘ కాలం మడమ తిప్పకుండా రాజీలేని పోరాటం చేయడం వలన నిన్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని అన్నారు. క్షీరాభిషేకం అనంతరం చేసి స్వీట్ల పంపిణీ చేసుకొని టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి రాష్ట్ర నేతలు కందికట్ల విజయ్ మాదిగ, తడుగుల విజయ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతాల్లా రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు గోలీ సుధాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వరంగల్ మండల ఇన్చార్జి ఇసంపెల్లి రాజు మాదిగ, మున్సిపాలిటీ ఉద్యోగుల జేఏసీ అధ్యక్షులు బోట్ల రమేష్ మాదిగ సీనియర్ నాయకులు, రాజారపు భాస్కర్ మాదిగ, విల్సన్ మాదిగ, మంద సుమలత మాదిగ, చుక్క మహేందర్ మాదిగ, కట్ల రాము మాదిగ తదితరులు పాల్గొన్నారు.





## సిఎం రేవంత్‌ను సన్మానించిన మాదిగ సంఘాలు

**హైదరాబాద్,మార్చి19(జర్నలిస్ట్ వార్త):**
ఎస్సీ ఉపకులాల వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపిన నేపథ్యంలో అసెంబ్లీ కమిటీ హాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఎస్సీ సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలిపాయి. వర్గీకరణ పోరాటంలో అమరులైన వారికి నివాళిగా 2 నిముషాలు మౌనం పాటించారు సీఎం, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు. పెద్ద సంఖ్యలో తరలివచ్చి ముఖ్యమంత్రికి మాదిగ సంఘాల నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు చేసినందుకు అసెంబ్లీ కమిటీ హాల్ లో సీఎం రేవంత్ కి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. నన్ను ఒక్కడినే కాదు.. రాహుల్ గాంధీని... కేబినెట్ ని అభినందించాలి.. రాహుల్ గాంధీ నేనున్న అని చెప్పడంతో ధైర్యం వచ్చింది.. దామోదర రాజనర్సింహ కేబినెట్ సబ్ కమిటీ- ఛైర్మన్ తీసుకో అంటే నాకు వద్దు అన్నారు.. నా పనే నేను ఎక్కువ చేసుకున్న అనుకుంటారు అని వద్దన్నారు.. 199 పేజీల విశ్లేషణ ఇచ్చారు కమిషన్ ఛైర్మన్. ఇప్పటి వరకు ఉద్యోగాలు రాని.. వర్గాలను కూడా గుర్తించాం.. ఇప్పుడు తొమ్మిది కాదు..పావు తక్కువ పది మీ రిజర్వేషన్. ఇది ఎవరికి వ్యతిరేకం కాదు.. మీకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడం.. నేను ఉన్న కాబట్టి వేగంగా సుప్రీం కోర్టు తీర్పు అమలు చేశా.. నాకు మొదటి నుండి మాదిగ పిల్లలే నా వెంట ఉన్నారని అన్నారు. మీకు సహనం ఎక్కువ.. పదేళ్లు వేచి చూశారు.. నాకు అవకాశం ఇచ్చారు.. సుప్రీం కోర్టులో కేసులు వాయిదా పడుతున్నాయి.. అందుకే



నేనే మంచి అడ్వకేట్ నీ పెట్టీ- పంపిన.. మందకృష్ణతో నాకేం విభేదం లేదు.. కానీ ఆయన నా కంటే... కిషన్ రెడ్డిని ఎక్కువ నమ్ముతున్నాడు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా ఇప్పటి వరకు అమలు చేయలేదు.. మీ జాతికి న్యాయం చేయాలని అనుకున్న.. బిల్లుకు ప్రాసెస్ ఉంటది.. అందుకే పకడ్బందీగా చేశాం.బిల్లు అమల్లోకి వచ్చేంత వరకు నోటిఫికేషన్ ఇవ్వను అని చెప్పినా.. ఇప్పటి వరకు నోటిఫికేషన్ ఇవ్వలేదు.. పదేళ్లు నాతో జాతి నడుస్తుంది.. పొలం కాడా మీకు.. మాకే కదా సంబంధం.. మార్చిపోతమా.. ఓయూ కి వీసీ ఇచ్చినా.. బాసర ఐఐఐటీకి వీసీగా మాదిగకు అవకాశం ఇచ్చాం.. ఉస్మానియా ప్రిన్సిపాల్ మాదిగ నీ వేశాం.. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మన అమ్మాయే.. మా వాళ్ళను పక్కన పెట్టీ కూడా మీకు అవకాశం ఇచ్చిన.. మీకు అన్యాయం అయ్యింది అని.. అవకాశం ఇచ్చాం..ఇవాల్టి తో ఐపోలేదు. నేను ఉన్నంత వరకు మీ వాడే కుర్చీలో ఉన్నాడు అనుకోండి.. నాకు పేరు తప్పా.. ఇంకేం ఆలోచన లేదు.. చిలక్కి చెప్పినట్టు- చెప్పినా.. చింత స్వామి నాకు కాలేజి నుండి తెలుసు.. ఆవేశం తగ్గించి..ఆలోచన పెంచుకోండి. బుడగ జంగాలు ఇండ్లు ఇచ్చే బాధ్యత నాది.. కొంత ఆలస్యం అవ్వచ్చు..ఓపిక గా ఉండండి.. మీరు ఎవ్వరితో కొట్లాడకండి.. మీకేం కావాలో చేయాలో చేయడానికి మేము ఉన్నాం. ఇకపై వరుసగా నోటిఫికేషన్ లు.. పిల్లల్ని చదివించండి.. రాహుల్ గాంధీ కోసం ఓ సభ పెట్టండి.. మీరు ధర్మ యుద్ధం సభ పెట్టినప్పుడు నేను అండగా ఉన్న.. మీరు కూడా అండగా ఉండండి.. అభినందన కంటే గాంధీ కుటు-ంబానికి ఏం కావాలి అని ఉండదు' అని సీఎం రేవంత్ అన్నారు.

## హైకోర్టులో సిఎం రేవంత్, కెటిఆర్‌లకు ఊరట

### ఇరు నేతలపై నమోదైన కేసుల కొట్టివేత

**హైదరాబాద్,మార్చి19(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. నార్సింగి పోలీస్ స్టేషన్‌లో 2020 మార్చిలో నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. జన్వాడ ప్రాంతంలో డ్రోన్ ఎగురవేశారంటూ రేవంత్ రెడ్డి సహా మరికొందరిపై నార్సింగి పోలీసులు కేసు నమోదు చేశారు. అదే సమయంలో, పోలీసులు రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అయితే, ఈ కేసును ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. రేవంత్ రెడ్డి తరఫు న్యాయవాది కోర్టులో వాదిస్తూ, జన్వాడ ఏరియా నిషిద్ధ ప్రాంతం కాదని స్పష్టం చేశారు. పోలీసులు అనవసరంగా ఈ కేసును నమోదు చేశారని తెలిపారు. పైగా, ఈ కేసులో రేవంత్ రెడ్డిపై తప్పుడు సెక్షన్లు ప్రయోగించారని వాదించారు. ప్రభుత్వ అభిప్రాయాన్ని వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) కూడా, డ్రోన్ ఎగురవేసిన




ప్రాంతం నిషిద్ధ జాబితాలో లేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి తరఫు వాదనలను పరిశీలించిన హైకోర్టు, 2020 మార్చిలో నార్సింగి పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తీర్పుతో రేవంత్ రెడ్డికి అనుకూలమైన తీర్పు లభించిందని రాజకీయ విశ్లేషకులు పేర్కొన్నారు. కేసు కొట్టివేతతో, 2020లో నమోదైన వివాదం ముగిసినట్టయింది. ఇకపోతే మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పై నమోదైన కేసును కూడా హైకోర్టు కొట్టివేసింది. సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసుపై విచారణ జరిపిన హైకోర్టు, ఇరువురి వాదనలు పరిశీలించి ఎఫ్ఐఆర్‌ను రద్దు చేస్తూ కీలక తీర్పు ఇచ్చింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కించపరిచేలా వ్యాఖ్యలు చేశారంటూ కేటీఆర్‌పై కేసు నమోదు జరిగింది. ఈ వ్యవహారంపై సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే, ఈ కేసులో సరైన ఆధారాలు లేవని, రాజకీయ కోణంలో దీనిని చూచితే సబబుగా ఉండదని కేటీ-ఆర్ తరఫు న్యాయవాదులు కోర్టులో వాదించారు. హైకోర్టు విచారణ సందర్భంగా, ఇరువురి వాదనలను పరిగణనలోకి తీసుకుంది. కేసు నమోదైన తరహా, అందులో పేర్కొన్న సెక్షన్లను సమీక్షించిన తర్వాత, ఈ కేసును కొనసాగించాల్సిన అవసరం లేదని హైకోర్టు తేల్చింది. దీంతో, సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తీర్పుతో కేటీఆర్‌కు ఊరట లభించింది.

# చిరంజీవికి ముద్దు ఇచ్చిన అభిమాని



తరాలు మారిన మెగాస్టార్ క్రేజ్ ఏమాత్రం తగ్గదు. ఆయన సినిమాలు ఎప్పటికీ ప్రేక్షకులకి మంచి వినోదం పంచుతూనే ఉంటాయి. మెగాస్టార్ చిరంజీవి జర్నీ దాదాపు ఐదు దశాబ్దాలుగా సాగుతుంది. చిరంజీవి 1978లో నటుడిగా మారారు. పునాదిరాళు చిత్రంలో నటించి నటుడిగా మారిన చిరంజీవి ఆ తర్వాత వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం లేదు. మెగాస్టార్‌గా ఇండస్ట్రీని ఏలుతున్నారు. ఇప్పటికీ చిరంజీవి యువకులకి పోటీగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులని అలరిస్తున్నారు. ఇక ఆయన అభిమాన గణం రోజు రోజుకి పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. ఆయనకి మన ఇండియాలోనే కాదు విదేశాలలోను భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అమెరికాలో ఉన్న డాక్టర్ ఇస్మాయిల్ సుహైల్ పెనుకొండ మెగాస్టార్ చిరంజీవికి డై హార్డ్ ఫ్యాన్ కాగా, ఆయన తన టెస్లా కారుకు 'మెగాస్టార్' అని వచ్చేలా నంబర్ ప్లేట్ వేయించుకున్నాడు. టోటల్ టెక్సాస్ లో చూస్తే ఈ నంబర్ ప్లేట్ ఉన్న కారు ఇదొక్కటే ఉంటుంది. మనోడు చిరంజీవిపై ఎప్పటికప్పుడు తన అభిమానం చూపిస్తూ ఉంటారు. ఇక చిరంజీవి రీసెంట్‌గా యూకే పార్లమెంట్‌లో లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును అందుకోవడానికి లండన్ వెళ్లారు. ఆయన హీత్రూ విమానాశ్రయంలో దిగగానే, అభిమానులు, తెలుగు ప్రవాసులు చిరుకి ఘన స్వాగతం పలికేందుకు అక్కడికి భారీగా చేరుకున్నారు. అయితే ఒక మహిళా అభిమాని చిరంజీవి బుగ్గపై ముద్దు పెట్టుకోవడం ద్వారా తన అభిమానాన్ని చాటుకుంది.. ఇప్పుడు ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చిరంజీవిని ముద్దు పెట్టుకున్న మహిళ కుమారుడు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, "చిన్నప్పుడు, నేను చిరంజీవిని కలవాలని పట్టుబట్టేవాడిని. ఈరోజు, నా తల్లిని అతనిని కలవడానికి తీసుకెళ్లాను" అని రాసుకొచ్చారు. ఈ పిక్ ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటుంది. అయితే మహిళా అభిమాని ముద్దు పెడుతున్న సమయంలో చిరు చిన్న చిరునవ్వు నవ్వడం ఫొటోలో గమనించవచ్చు. ఇక బుధవారం సాయంత్రం చిరంజీవిని యూకే పార్లమెంట్‌లో జీవిత సాఫల్య పురస్కారంతో సత్కరించనున్నారు. నాలుగు దశాబ్దాలుగా సినిమా, సామాజిక సేవకు ఆయన చేసిన కృషికి గాను ఆయనకి ఈ గుర్తింపు దక్కింది.

# వరుస సినిమాలలో దూసుకెళ్తున్న మీనాక్షిచౌదరి



మీనాక్షి చౌదరి.. సుశాంత్ 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' మూవీతో టాలీవుడ్‌ను పలకరించిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత మాస్ మహారాజా రవితేజ హీరోగా చేసిన 'ఖిలాడీ'లో నటించి మెప్పించింది. మాస్ పాటకు స్టెప్పులేసి అదరహో అనిపించింది. హాట్ హాట్ అందాలతో కుర్రాళ్లను గిలిగింతలు పెట్టింది. మీనాక్షి చౌదరి. సుశాంత్ 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' మూవీతో టాలీవుడ్‌ను పలకరించిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత మాస్ మహారాజా రవితేజ హీరోగా చేసిన 'ఖిలాడీ'లో నటించి మెప్పించింది. మాస్ పాటకు స్టెప్పులేసి అదరహో అనిపించింది. హాట్ హాట్ అందాలతో కుర్రాళ్లను గిలిగింతలు పెట్టింది. ఆ తర్వాత అడివి శేష్ సరసన 'హిట్-2'లో చేసింది. కెరీర్ బిగినింగ్ లో కాస్త స్లోగా సినిమాలు చేసిన ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు వరుస సినిమాలతో దూసుకుపోతుంది. కెరీర్ స్టార్టింగ్ లోనే సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలో నటించే అవకాశం అందుకుంది. మహేష్ బాబు నటించిన గుంటూరు కారంలో నటించి మెప్పించింది. ఇవి కాక రీసెంట్ గా విశ్వక్ సేన్, వరుణ్ తేజ్, దుల్కర్ సల్మాన్ హీరోలు సినిమాల్లో నటించి మెప్పించింది. రీసెంట్ సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో భారీ హిట్ అందుకుంది. అలాగే కొన్ని తెలుగు సినిమాలను ఓకే చేసింది. ఇక సోషల్ మీడియా ఈ బ్యూటీ పంచుకునే ఫోటోలు కుర్రాళ్లను తెగ కవ్విస్తున్నాయి. ఇలాంటి లవర్ మనకు రావాలి అంటూ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్. తన అందంతో అంతలా నెటిజన్స్ ను ఆకట్టుకుంటుంది ఈ చిన్నది.

# పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిహారిక కొణిదల రెండో సినిమా



మెగా డాటర్ నిహారిక కొణిదల తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ లో రెండో సినిమాకు సిద్ధమవుతున్నారు. ఈ బ్యానర్‌లో గతేడాది మొదటి సినిమాగా కమిటీ కుర్రోళ్లు అనే చిత్రం వచ్చిన విషయం తెలిసిందే. నిర్మాతగా నిహారిక తొలి చిత్రంతోనే గ్రాండ్ సక్సెస్ అందుకున్నారు. ఇప్పుడు రెండో సినిమాను ఫిమేల్ డైరెక్టర్ మానస శర్మతో చేయబోతున్నారు.మానస శర్మ గతంలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ లో క్రియేటివ్ డైరెక్టర్ గా 'ఒక చిన్న ఫ్యామిలి స్టోరీ' (జీ5 వెబ్ సిరీస్), అలాగే డైరెక్టర్ గా 'బెంచ్ లైఫ్' (సోనీ లివ్ వెబ్ సిరీస్) చేశారు. ఇప్పుడు మానస శర్మ పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ లో 3వ ప్రాజెక్టుగా ఫీచర్ ఫిల్మ్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి.

# కీర్తి సురేష్.. ఈసారి మరింత రొమాన్స్



తెలుగు సినీ ప్రియులకు జెట్ స్పీడ్ లో దగ్గరైన స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్, గత కొంతకాలంగా తన కెరీర్‌ను భిన్నమైన ట్రాక్ లో హైలెట్ చేసుకుంటోంది. సౌత్‌లో పలు సక్సెస్‌ఫుల్ ప్రాజెక్టులు చేసిన తర్వాత, ఆమె బాలీవుడ్ వైపు అడుగులు వేస్తోంది. 'మహానటి' వంటి క్లాసిక్ హిట్ తర్వాత కీర్తి కెరీర్‌కు భారీ మార్పు వచ్చింది. ముఖ్యంగా, సౌత్ ఇండస్ట్రీలోనే కాకుండా ఇతర పరిశ్రమల్లోనూ తన పరిధిని విస్తరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.ప్రస్తుతం కీర్తి హిందీలో క్రేజీ ప్రాజెక్టులలో నటిస్తోంది. అందులో గత ఏడాది వచ్చిన 'బేబీ జాన్' అంతగా హిట్ కాలేదు, ఈ సినిమా అట్లీ నిర్మాణంలో తెరకెక్కిన ఈ సినిమా భారీ నష్టాలను మిగిల్చింది. మరోవైపు 'అక్క' అనే సినిమాలో నటిస్తోంది. ఇందులో రాధికా ఆప్టే, తను ఆజ్మి, దీప్తి సాల్విలతో కలిసి ప్రధాన పాత్ర పోషిస్తోంది. ఈ చిత్రం సౌత్ ఇండియన్ బ్యాక్‌డ్రాప్‌లో ఉన్న మహిళా గ్యాంగ్‌స్టర్స్ కథగా హైలెట్ అవుతోంది. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించి వచ్చిన టీజర్ కీర్తి పాత్రకు మంచి హైప్ క్రియేట్ చేసింది. ఇదిలా ఉంటే, కీర్తి ఇప్పుడు బాలీవుడ్‌లో కొత్త కోణాన్ని ఎక్స్‌ప్లోర్ చేయడానికి సిద్ధమవుతోంది. రీసెంట్‌గా ఆమె ఒక రొమాంటిక్ కామెడీ సినిమాలో నటించేందుకు చర్చలు జరుపుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. గతంలో ఆమె 'నేను శైలజ', 'నేను లోకల్', 'రంగ్‌దే' వంటి సినిమాల్లో లవబుల్ పాత్రలు పోషించి, ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు బాలీవుడ్‌లో కూడా అలాంటి ఫన్ అండ్ లైట్‌హార్టెడ్ పాత్రను చేయబోతోందని తెలుస్తోంది. సినిమా కథ, ఇతర నటీనటుల వివరాలు ఇంకా రివీల్ చేయలేదు కానీ, ఇది ఆమెకు హిందీ మార్కెట్‌లో మంచి అవకాశంగా మారవచ్చనే అంచనాలు ఉన్నాయి.గతంలో కంటే ఈసారి రొమాంటిక్ డోస్ కాస్త ఎక్కువగానే ఉంటుందట. కీర్తి కెరీర్‌లో లేటెస్ట్ మార్పులు చూస్తుంటే, ఆమె తెలుగులోనే కాకుండా తమిళం, హిందీలోనూ తన స్థాయిని పెంచుకోవడానికి కృషి చేస్తోంది. ప్రస్తుతం ఆమె చేతిలో మరోకొన్ని సౌత్ సినిమాలు కూడా ఉన్నాయి. సౌత్‌లో మంచి కమర్షియల్ సినిమాలే కాకుండా, కంటెంట్ బేస్డ్ ఫిల్మ్స్‌పై కూడా ఫోకస్ పెట్టింది. బాలీవుడ్‌లో తనకు సరైన స్థానం సంపాదించుకోవాలంటే, వరుసగా మంచి కథల్ని ఎంచుకోవడం ఎంతో ముఖ్యం.ఈ కొత్త ప్రయోగం కీర్తి సురేష్‌కి ఎలాంటి ఫలితాన్ని ఇస్తుందో చూడాలి. ఇప్పటికే బాలీవుడ్‌లో హిట్ హీరోయిన్ల మధ్య హెల్తీ కాంపిటేషన్ ఉంది. కానీ కీర్తి తన మల్టీ టాలెంటెడ్ పెర్ఫార్మెన్స్‌తో అక్కడ సక్సెస్ అవుతుందా అనే ప్రశ్నకు సమాధానం రాబోయే రోజుల్లో తెలుస్తుంది. మొత్తానికి, రొమాంటిక్ కామెడీతో బాలీవుడ్ ప్రేక్షకులకు కొత్త కీర్తిని పరిచయం చేసే ప్రయత్నం ఆమె చేస్తున్నట్లు స్పష్టమవుతోంది.

# మోహన్ బాబు పుట్టినరోజు... మనోజ్ ఎమోషనల్ పోస్ట్!

మీతో కలిసి ఉండే క్షణాల కోసం ఎదురుచూస్తున్నా అంటూ భావోద్వేగ పోస్ట్ తన తండ్రి, నటుడు మోహన్ బాబు పుట్టినరోజు సందర్భంగా కుమారుడు మంచు మనోజ్ సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ పోస్టు పెట్టారు. తండ్రికి బర్త్‌డే విషెస్ తెలుపుతూ మనోజ్ చేసిన ట్వీట్ ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. "పుట్టినరోజు శుభాకాంక్షలు నాన్న. మనమంతా కలిసి వేడుకలను చేసుకునే ఈరోజు మీ పక్కన ఉండే అవకాశాన్ని కోల్పోయాం. మీతో కలిసి ఉండే క్షణాల కోసం ఎదురుచూస్తున్నా. లవ్ యూ" అంటూ మనోజ్ భావోద్వేగపూరిత పోస్ట్ పెట్టారు. దీనికి ఒక ఫొటోతో పాటు వీడియోను మనోజ్ జోడించారు. ఇక ఇటీవల మంచు కుటుంబంలో గొడవల కారణంగా మనోజ్, మోహన్ బాబు మధ్య దూరం పెరిగిన విషయం తెలిసిందే. ఈ వివాదాల నేపథ్యంలో మనోజ్ పెట్టిన ఈ పోస్టు ఆసక్తికరంగా మారింది.



# మళ్లీ వస్తున్న 'ఆదిత్య 369'



%'గాడ్ ఆఫ్ మాసెస్' నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటించిన సినిమా 'ఆదిత్య 369'. ప్రసిద్ధ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వం వహించగా, గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం సమర్పణలో శ్రీదేవి మూవీస్ సంస్థ నిర్మించిన చిత్రమిది. విమర్శకుల ప్రశంసలతో పాటు ప్రేక్షకుల మన్ననలు అందుకున్న ఈ చిత్రాన్ని ఏప్రిల్ 11న గ్రాండ్‌గా రీ రిలీజ్ చేస్తున్నారు. 'ఆదిత్య 369' రీ రిలీజ్ సందర్భంగా శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ%ా%"ఈ చిత్రాన్ని 4కెలో డిజిటలైజ్ చేశాం. సౌండ్ కూడా 5.1 క్వాలిటీలోకి మార్చాము. ప్రసాద్స్ డిజిటల్ టీం ఆరు నెలల పాటు శ్రమించి చక్కటి అవుట్ పుట్ ఇచ్చారు. 34 ఏళ్ళ క్రితం జూలై 18, 1991న విడుదలైన ఈ సినిమాకు ప్రేక్షకుల్లో ఇప్పటికీ ఎంతో క్రేజ్ ఉంది. రీ రిలీజ్ చేస్తామని ప్రకటించగానే ఎంతో మంది విడుదల తేదీ కోసం ఆసక్తిని కనబరిచారు. అప్పట్లో ఇది చాలా అడ్వాన్స్ సినిమా. ఇప్పటి ట్రెండ్‌కి కూడా కనెక్ట్ అయ్యే సినిమా.'ఆదిత్య 369' చిత్రాన్ని నేను నిర్మించడానికి నాకెంతో సహకరించిన ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంకి జీవితాంతం రుణపడి వుంటాను. ఇంత గొప్ప ప్రాజెక్టు నాకు ఇచ్చి నిర్మాతగా నన్ను ఎన్నో మెట్లు ఎక్కించిన నందమూరి బాలకృష్ణకి, సింగీతం శ్రీనివాసరావుకి ఇలా రీ రిలీజ్ చేస్తున్నామని చెబితే చాలా ఆనందపడ్డారు. అప్పట్లో నేను కొత్త నిర్మాత అయినా సరే నన్ను నమ్మి ఈ సినిమా చేసే అవకాశం ఇచ్చిన బాలయ్య బాబుకి సదా కృతజ్ఞుడిని. శ్రీకృష్ణదేవరాయలుగా, కృష్ణ కుమార్‌గా%ా% రెండు పాత్రల్లోనూ ఆయన అద్భుతమైన నటన కనబరిచారు. సినిమాలో చాలా అందంగా కనపడతారు. ఆయన నటనలో రాజసం ఉట్టిపడుతుంది. కథకుడిగా, దర్శకుడిగా సింగీతం శ్రీనివాసరావు అద్భుతమైన ప్రతిభ కనబరిచిన చిత్రమిది. ఇటువంటి కథా ఆలోచన ఆయనకు రావడమే కాదు, తెలుగు తెరపై అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ నభూతో నభవిష్యత్ అనే రీతిలో ఈ సినిమాని తీర్చిదిద్దారు.